

0933520440
09305978486
09794359502

PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police
station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్



Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.



RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 254 విశాఖపట్నం, 25 జూలై 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## అమరావతిలో ఇళ్ల నిర్మాణాలకు జగన్‌చే శంకుస్థాపన



నవరత్నాలు, పేదలందరికీ ఇళ్లు పథకం కింద సీఆర్డీఏలో 50 వేలకుపైగా ఇళ్ల నిర్మాణానికి ఏపీ సీఎం వైఎస్ జగన్ సోమవారం శంకుస్థాపన చేశారు. సీఆర్‌డీఏ పరిధిలో 1402 ఎకరాలు, 25 లేఅవుట్‌లలో 50,793 మంది పేదలకు.. ఈ ఏడాది మే 26న ఏపీ సర్కార్ ఉచితంగా ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే.. ఇవాళ అమరావతి పరిధిలోని కృష్ణాయపాలెం గ్రామంలో జరిగిన ఈ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన సీఎం జగన్.. ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారంటూ ఓ వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. తాడేపల్లి నుంచి రానుపోనూ కేవలం 25 కిలోమీటర్లు ఉన్న ఈ దూరాన్ని రీచ్ అయ్యేందుకు సీఎం హెలికాప్టర్‌లో వచ్చారని కొందరు నెట్టింట ప్రచారం చేస్తున్నారు. ఇదే కాకుండా ఈ ప్రోగ్రాంకు ఏకంగా 9 కోట్లు ఖర్చు చేశారని కూడా నెటిజన్లు విమర్శిస్తున్నారు. అయితే ఇందులో ఎంత నిజముందో.. ప్రభుత్వ అధికారులే దీనికి సమాధానం చెప్పారు.

**ప్రభుత్వ అధికారుల సమాధానం ఇదే..**

ఉదయం సీఎం రాజధాని ఇళ్ళ నిర్మాణ కార్యక్రమానికి దాదాపు 47,500 మంది లబ్దిదారులతో కలిసి వచ్చారు. వాళ్ల కోసం 800 బస్‌లు ఏర్పాటు చేశారు. వెంకటపాలెం, కృష్ణాయపాలెం రెండు చోట్లా సీఎం ప్రోగ్రామ్ ఉంది. ఆ రెండు ఊర్లకు సంబంధించిన రోడ్లపై సీఎం కాన్వాయ్ వచ్చి ఉంటే.. ఈ 800 బస్‌లను ఆపేయాల్సి వస్తుంది. వాళ్లం దరిని ఇబ్బంది పెట్టకూడదనే ఉద్దేశం తోనే సీఎం హెలికాప్టర్‌లో వచ్చారని సీఎంఓ అధికారులు అంటున్నారు. రాజధాని ప్రాంతంలో గత ప్రభుత్వం కనీసం రోడ్లు కూడా వేయలేకపోయారని అంటున్నారు వైసీపీ నేతలు. ఇక సీఎం ప్రోగ్రామ్‌కు దాదాపు 50 వేల మంది ప్రజలు వచ్చారు. వాళ్లకు స్నాక్స్, ఫుడ్ పాకెట్స్, వాటర్ ప్యాకెట్స్.. అలాగే సీఎం కోసం ఏర్పాటు చేసిన వేదిక.. బస్‌లకు అయిన ఖర్చు మొత్తం కలిపి రూ. 4 నుంచి 5 కోట్లు అయి ఉండొచ్చునని అధికారులు అంటున్నారు. అయితే గత ప్రభుత్వంలో కూడా ఇలాంటి అనేక కార్యక్రమాలకు ఇంతకంటే ఎక్కువ ఖర్చు పెట్టారని వైసీపీ నేతలు దుయ్యబట్టారు.

## ఉత్తరాదిలో వేదపారాయణాన్ని విస్తృతం చేయండి

### స్వరూపా నందేంద్ర స్వామీజీకి చార్‌ధామ్ కమిటీ ఛైర్మన్ విజ్ఞప్తి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాము లను కేదార్‌నాథ్, బదరీనాథ్ ఆలయ కమిటీ అధ్యక్షులు అజేంద్ర అజయ్ కలిసారు. సోమవారం రిషికేష్‌లోని విశాఖ శ్రీ శారదాపీఠం ఆశ్రమానికి వెళ్ళి చార్‌ధామ్ ప్రసాదాలను పీఠాధి పతులకు అందజేసారు. ఈ సందర్భంగా స్వరూపానందేంద్ర స్వామి పలు సూచనలు చేసారు. ఉత్తర భారతదేశంలో వేద పరిరక్షణకు ప్రాధాన్యత కొరవడుతోందని, కేదార్, బదరీలలో నిత్యం వేద పారాయణ చేయాలని సూచించారు. వేద పారాయణ జరిగిన చోట భక్తులపై భగవదనుగ్రహం ద్విగుణీకృతమవుతుందని తెలిపారు. ఉత్తర భారతావనిలో శుక్ల యజుర్వేదానికి ఆదరణ ఉందని, కాన్వ, మాధ్యందిని వేదశాఖలు పారాయణ చేపట్టాలని సూచించారు. వేద పరిరక్షణ బాధ్యతను కేదార్, బదరీ ధామ్ ఆలయాలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా

(మిగతా 2లో)

## బాలికను వంచించి అత్యాచారం- అవమానంతో ఆమె ఆత్మహత్య



**విజయవాడ:** కృష్ణా జిల్లా పామర్రు మండలంలో బాలిక మిస్సింగ్ కేసు ఉదంతం విషాదాంతమైంది. నాలుగు రోజుల క్రితం మిస్ అయినా బాలిక నిన్న పంట కాలువలో శవమై తేలింది. ప్రేమ పేరుతో ట్రాప్ చేసి 9 వ తరగతి చదువుతున్న బాలికను లాడ్జ్ కు తీసుకువెళ్లి అత్యాచారం చేసారు ఇద్దరు అన్నదమ్ములు. గత నాలుగు రోజులుగా బాలిక ఆచూకీ కోసం గాలింపు చేపట్టిన పోలీసులు, మొవ్వ మండలం మంత్రిపాలెం కాలువలో బాలిక మృతదేహాన్ని నిన్న సాయంతం పోలీసులు గుర్తించారు. బాలిక తల్లి వాణి 20 వ తేదీ మిస్సింగ్ కేస్ నమోదు చేసింది. ఫిర్యాదు చేసిన వెంటనే 12 బృందాలతో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దర్యాప్తు చేసిన పోలీసులు అనుమానితుడు లోకేష్ ను అతని బంధువైన నరేంద్ర బాలికను ఉయ్యూరులోని ఓ లాడ్జి కు తీసుకువెళ్లి బలవంతంగా అత్యాచారం చేసినట్లు గుర్తించారు. అదే రోజు బాలికను ఊరు దగ్గర్లో

(మిగతా 2లో)

## హైదరాబాద్-కటక్ మధ్య ప్రత్యేక రైళ్లు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అదనపు రద్దీని క్లియర్ చేయడానికి, హైదరాబాద్-కటక్-హైదరాబాద్ మధ్య ప్రత్యేక రైలు సేవలను పొడిగించాలని రైల్వే నిర్ణయించింది.

రైలు నం. 07165 హైదరాబాద్- కటక్ ప్రత్యేక రైలు 01.08.2023 నుండి 26.09.2023 వరకు 20.10 గంటలకు హైదరాబాద్‌లో బయలుదేరి 09.05.గం.లకు దువ్వాడ చేరుకుని మరుసటి రోజు 09.07.గం.లకు బయలుదేరి 17.4.5 గంటలకు కటక్ చేరుకుంటుంది.

తిరుగు దిశలో రైలు నెం. 07166 కటక్-హైదరాబాద్ ప్రత్యేక రైలు 02.08.2023 నుండి 27.09.2023 వరకు కటక్‌లో బయలుదేరి మరుసటి రోజు 07.35 గంటలకు దువ్వాడ చేరుకుని 07.37 గంటలకు బయలుదేరి 21.00 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది.

స్టాప్‌లు: సికింద్రాబాద్, నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం,

(మిగతా 2లో)

## మణిపూర్‌పై పార్లమెంట్ మళ్లీ వాయిదా



మణిపూర్ ఘటనలపై సోమవారం పార్లమెంట్ ఉభయసభలు అట్టుడికాయి. ఉదయం సమావేశమైనప్పటి నుంచి ఉభయసభల్లోనూ విపక్షాలు మణిపూర్ ఘటనలపై ప్రధాని మోడీ స్పందన కోరుతూ కార్యకలాపాల్ని అడ్డుకున్నాయి. కేంద్రం తరపున మంత్రులు పదే పదే విజ్ఞప్తి చేసినా, స్పీకర్, రాజ్యసభ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ నచ్చజెప్పేందుకు ప్రయత్నించినా విపక్షాలు శాంతించలేదు. అసలే ఇండియా పేరుతో కొత్త కూటమి ఏర్పాటు చేసుకుని ఏకమైన విపక్షాలు ఉమ్మడి నిరసనలు కొనసాగించాయి. దీంతో ఉభయసభలు పదే పదే వాయిదా పడ్డాయి.

విపక్షాల నిరసనలతో ఇవాళ లోక్‌సభ, రాజ్యసభ కార్యకలాపాలు రేపటికి వాయిదా పడ్డాయి. వర్షాకాల సమావేశాల మూడో రోజు పార్లమెంటు మణిపూర్ పరిస్థితిపై ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రకటనపై ప్రతిపక్ష సభ్యులు వరుస నిరసనలను కొనసాగించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ అంశంపై చర్చిస్తామని సభకు హామీ ఇచ్చినప్పటికీ విపక్షాలు శాంతించలేదు. ఈ నిరసనల మధ్యే రాజ్యసభలో ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ సస్పెండ్ అయ్యారు. ఢిల్లీ ఆర్డినెన్స్ పై ఆయన కేంద్రమంత్రులతో వాగ్వాదానికి దిగారు. సభాపతి శాంతించాలని పదే పదే కోరినా నిరసన కొనసాగించారు. దీంతో సస్పెండ్ చేశారు.

మరోవైపు లోక్‌సభ మధ్యాహ్నం 2:30 గంటలకు తిరిగి సమావేశమైంది. అయితే అంతకుముందు వాయిదా తర్వాత ప్రతిపక్ష బెంచ్‌ల నుండి నినాదాలు కొనసాగాయి. స్పీకర్ ఓం బిర్లా వారిని శాంతింపజేసేందుకు ప్రయత్నించారు. ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉన్నందున ప్రతిపక్షాలు ఎందుకు చర్చకు అనుమతించడం లేదో అర్థం కావడం లేదని అమిత్ షా ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అంతకుముందు ప్రభుత్వం మూడు బిల్లులను ప్రవేశపెట్టింది. మరో బిల్లును ఉపసంహరించుకుంది. కేంద్రం సోమవారం డీఎన్‌ఏ టెక్నాలజీ (యూజ్ అండ్ అప్లికేషన్) రెగ్యులేషన్ బిల్లు, 2019ని ఉపసంహరించుకోగా, నేషనల్ డెంటల్ కమిషన్ బిల్లు, 2023, నేషనల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ కమిషన్ బిల్లు, 2023 మరియు రాజ్యాంగ (షెడ్యూల్డ్ కులాల) ఆర్డర్ (సవరణ) బిల్లు, 2023ని ప్రవేశపెట్టింది.అయితే విపక్షాల నిరసనలతో వీటిపై చర్చ ముందుకు సాగలేదు. చివరికి ఉభయసభలు మంగళవారం వాయిదా పడ్డాయి.

## అనకాపల్లి కలెక్టరేట్‌లో గిరిజన మంత్రి సమీక్ష



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వ అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి లతో కలిసి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి పనుల తీరును క్షుణ్ణంగా సమీక్షించారు. పది మందికి మంచి జరిగే పనులను వేగంగా పూర్తి చేసినట్లయితే ప్రజలకు న్యాయం చేసినట్లు అవుతుందని చెప్పారు. గృహ నిర్మాణం రోడ్లు భవనాలు పురపాలక శాఖ, జల వనరుల శాఖ, వైద్య ఆరోగ్యం విద్య సంక్షేమం నాడు నేడు ఉపాధి హామీ స్త్రీ శిశు సంక్షేమం జగనన్నకు చెబుదాం గడప గడపకు మన ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాలపై ఆయా శాఖల అధికారులతో మంత్రులు సమీక్షించారు.ఇన్చార్జి మంత్రి రాజన్న దొర మాట్లాడుతూ దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్ తో కలిసి అవసరమైతే సంబంధిత శాఖమంత్రిని సంప్రదించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆశయం మేరకు ప్రతి ఒక్కరికి సత్వర న్యాయం చేయాలన్నారు. సాగునీటి పారుదల, తాగునీరు, అందరికీ వైద్యం, విద్య సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రహదారులకు మరమ్మత్తులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అనకాపల్లి నియోజకవర్గంలోని అనకాపల్లి, కసింకోట మండలాల్లో అమలు జరుగుతున్న ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. అనకాపల్లి ఎంపీపీ గొర్లీ సూరిబాబు వివిధ సమస్యలను మంత్రులకు తెలియ చేశారు.

పరిశ్రమల శాఖ మంత్రి జి. అమరనాథ్ సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడుతూ అవసరమైతే ముఖ్యమంత్రి గారితో మాట్లాడి అవసరమైన నిధులు మంజూరు చేయిస్తానని చెప్పారు. అనకాపల్లి జిల్లా కేంద్రం అయిన దగ్గర నుంచి పారిశ్రామికంగా పరుగులు తీస్తోందన్నారు. దానికి అనుగుణంగా మౌలిక వసతులు అభివృద్ధి చేసే

(మిగతా 2లో)

## పోలవరం పూర్తికి ఇంకా 12,911 కోట్లు కావాలి



**న్యూఢిల్లీ:** పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ తొలిదశలో మిగిలిన పనులు పూర్తి చేయడానికి అదనంగా 12,911 కోట్ల రూపాయలు విడుదల చేయడానికి ఆర్థిక మంత్రిత్వ శాఖలోని వ్యయ విభాగం ఆమోదం తెలిపినట్లు కేంద్ర జల శక్తి శాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు వెల్లడించారు. రాజ్యసభలో సోమవారం వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయ సాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబు చెబుతూ పోలవరం ప్రాజెక్ట్ తొలిదశ కింద చేపట్టిన నిర్మాణాల్లో మిగిలిన పనులు పూర్తి చేసి 41.15 మీటర్ల వరకు నీటిని నిలువ చేసేందుకు 10 వేల 911.15 కోట్ల రూపాయలు, వరదల కారణంగా దెబ్బతిన్న నిర్మాణాల మరమ్మతుల కోసం మరో 2 వేల కోట్ల రూపాయలు విడుదల చేయడానికి తమకు అభ్యంతరం లేదని ఆర్థిక మంత్రిత్వ శాఖలోని వ్యయ విభాగం గత జూన్ 5న తెలిపిందని పేర్కొన్నారు. పోలవరం నిధులకు సంబంధించి గతంలో తీసుకున్న నిర్ణయాన్ని సవరిస్తూ కేంద్ర మంత్రివర్గం తాజా ప్రతిపాదనలను ఆమోదించాల్సి ఉందని మంత్రి వివరించారు.

పోలవరం తొలిదశ నిర్మాణంలో మిగిలిన పనులు పూర్తి చేయడానికి సవరించిన అంచనాల ప్రకారం 17,144 కోట్ల రూపాయలు అవసరం ఉంటుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గత జూన్ 5న తమకు ప్రతిపాదనలు సమర్పించిందని మంత్రి తెలిపారు. వీటిని త్వరితగతిన పరిశీలించి ప్రభుత్వ ఆమోదం పొందేందుకు తగిన చర్యలు తీసుకున్నట్లు ఆయన చెప్పారు. అయితే ఈ ప్రక్రియ నిర్దిష్ట కాలపరిమితిలోగా పూర్తి చేయాలని కోరడం సబబు కాదని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ సవరించిన అంచనా వ్యయంకు సంబంధించి మార్చి 15, 2022న రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన

(మిగతా 2లో)

## వైజాగ్ ఇనార్బిట్ మాల్‌కు ఆగస్టు 1న శంకుస్థాపన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన నగర ప్రజల జీవన విధానానికి తగ్గట్టు ఉపయోగపడే ఇనార్బిట్ మాల్ ను ఆగస్టు 1వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి చే శంకుస్థాపనకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని జివిఎంసి కమిషనర్ సీ ఎం సాయి కాంత్ వర్మ పేర్కొన్నారు. సోమవారం ఆయన 5వ జోన్ 45వ వార్డు పరిధిలోని కైలాసపురం రోడ్లో ఏర్పాటు చేయనున్న ఇనార్బిట్ మాల్ శంకుస్థాపన, పార్కింగ్, స్టేజి, రెస్ట్ రూమ్ తదితర ఏర్పాట్లను గూర్చి అధికారులతో సమీక్షించి వారికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

ఈ పర్యటనలో అదనపు

(మిగతా 2లో)

## వివిధ సమస్యలపై జేసీ ఎదుట పలువురి స్పందన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జగనన్నకు చెబుదాం (స్పందన ) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కారం కొరకు కృషి చేయాలని జాయింట్ కలక్టర్ కె.యస్ విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం ద్వారా అందే అర్జీలకు నాణ్యతతో పరిష్కారం కొరకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అదేవిదంగా దరఖాస్తులను కాలపరిమితిలోగా పూర్తి చేసేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు.రైతు బజార్ కార్డులు , జీవీఎంసీ లో ప్రణాళిక అనుమతులు, టీడీఆర్ , డ్రైనేజీ సమస్యలపై అధిక ఫిర్యాదులు అందినట్లు తెలిపారు.ప్రైవేట్ సమస్యలు కూడా వస్తున్నాయని, జిల్లా లీగల్ సర్వీసెస్ ద్వారా గైడెన్స్ ఇస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర స్థాయి జగనన్నకు చెబుదాం కాల్ సెంటర్ విశాఖలో ఉన్నట్లు చెప్పారు. దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించేందుకు ఆడిట్ టీం పని చేస్తున్నదన్నారు . అర్జీదారునికి కాల్ చేసి, పరిష్కారం పట్ల సంతృప్తి చెందని యెడల రీ ఓపెన్ చేయడం జరుగునన్నారు .

జగనన్నకు చెబుదాం అర్జీల పరిష్కారంలో 52 శాతంతో రాష్ట్రంలో ముందున్నామన్నారు .

అనంతరం ప్రజల దగ్గర నుండి విజ్ఞప్తులు స్వీకరించారు.

(మిగతా 2లో)

## (మొదటి పేజీ తరువాయిలు)

### ఉత్తరాదిలో వేదపారాయణాన్ని విస్తృతం చేయండి

విశాఖ శ్రీ శారదాపీఠం నిర్వహణలోని జగద్గురు శంకరాచార్య వేద పాఠశాల విద్యార్థులు వేదాలను పఠించగా అజేంద్ర అజయ్ ప్రశంసించారు. స్వరూపానందేంద్ర సూచనలపై బోర్డు సమావేశంలో చర్చిస్తామని తెలిపారు. వేద పోషణకు అవసరమైన సలహాలను అందించాల్సిందిగా పీఠాధిపతులను కోరారు. చాతుర్మాస్య దీక్ష ముగిసిన అనంతరం తమ క్షేత్రాలను సందర్శించాలని స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్రలను ఆయన ఆహ్వానించారు. తమ కమిటీ ఆధ్వర్యంలో ఏడు సంస్కృత పాఠశాలల ద్వారా ఉచిత విద్యను అంది స్తున్నామని స్వరూపానందేంద్ర దృష్టికి తెచ్చారు. కేదార్, బదరీ లకు వెళ్ళే మార్గంలో ఉన్న 45 ఆలయాలు, 20 ధర్మశాలలు తమ ఆధ్వర్యంలోనే నడుస్తున్నాయని వివరించారు. కేదార్, బదరీ ఆలయ కమిటీకి ఉత్తరాఖండ్ ప్రభుత్వం కేబినెట్ హోదా కల్పించిందని తెలిపారు.

### బాలికను వంచించి అత్యాచారం- అవమానంతో ఆమె ఆత్మహత్య

దింపేసినట్లు విచారంలో నిందితులు చెప్తున్నారు. మొత్తం 19 మందిని ఇప్పటి వరకు విచారించి నిందితులు లోకేష్, నరేంద్ర లపై 376(బి),376(విఎ),342, ఐపీసీ సెక్షన్, ఫోక్సో, ఎస్సీ ఎస్టీ యాక్ట్ కింద కేసు నమోదు చేసారు.

కానీ ఇప్పటికే బాలిక డెత్ మిస్టరీ గానే వుంది. హత్య, ఆత్మహత్య అనేది తేలాల్సి ఉంది. ఇద్దరు ట్రాప్ చేసి చేసిందా లేక గ్యాంగ్ రేప్ ఆ అనేది పోలీసులు నిర్ధారించాల్సి ఉంది. ప్రాథమికంగా అత్యాచార అవమానాన్ని తట్టుకోలేక బాలిక ఆత్మహత్య చేసుకొని ఉంటుందని నిర్ధారించారు పోలీసులు. పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిగితేగానీ వాస్తవం తెలియరాదని పోలీసులు అంటున్నారు.

### హైదరాబాద్-కటక్ మధ్య ప్రత్యేక రైళ్లు

అనకాపల్లి, దువ్వాడ, కొత్తవలస, విజయనగరం, శ్రీకాకుళం రోడ్డు, పలాస, బ్రహ్మపూర్, ఖుర్దారోడ్డు, భువనేశ్వర్ మధ్య హైదరాబాద్.

కంపోజిషన్: రైలులో 2వ ఏసీ-4, 3వ ఏసీ-8, స్లీపర్-6, జనరల్ క్లాస్-2 మరియు మోటార్ కార్-2 ఉంటాయి. (LHB కోచ్‌లు)

### అనకాపల్లి కలెక్టరేట్‌లో గిరిజన మంత్రి సమీక్ష

బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ముఖ్యంగా అనకాపల్లి పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందుతుంది అన్నారు. పట్టణం తో పాటు పారిశ్రామిక ప్రాంతాల వారి అవసరాలను తీర్చడానికి కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ ఇంజనీరింగ్, హౌసింగ్, రోడ్లు ఇరిగేషన్ లక్ష్యాలను వేగంగా పూర్తి చేయాలన్నారు.అనంతరం గ్రామ సచివాలయాల నిర్మాణం, గడపగడపకు ప్రభుత్వంలో వచ్చిన ఫిర్యాదులు హామీల పరిష్కారం, ఇంటింటికి కొలాయి, వైయస్సార్ హెల్త్ క్లినిక్ లు, నాడు నేడు పనులు, ఉపాధి హామీ పనులపై అధికారులకు మంత్రులు కలెక్టర్ సూచనలు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, సిపిఓ జి.రామారావు, జోనల్ కమిషనర్ వెంకటరమణ, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, డిఎంహెచ్వో డాక్టర్ హేమంత్, డిపిఓ శిరీష రాణి, హౌసింగ్ పిడి రమామణి, పి ఆర్ ఈఈ వీరన్న నాయుడు, డీఈవో వెంకట లక్ష్మమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పోలవరం పూర్తికి ఇంకా 12,911 కోట్లు కావాలి

ప్రతిపాదనల ప్రాతిపదికన తక్షణం 10 వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి జూలై 15, 2022న రాసిన లేఖను కూడా ఆర్థిక శాఖ వ్యయ విభాగం పరిగణలోకి తీసుకున్న పిమ్మటే మొత్తం 12,911 కోట్ల రూపాయల నిధుల విడుదలకు ఆమోదం తెలిపిందని మంత్రి పేర్కొన్నారు.

### వైజాగ్ ఇనార్బిట్ మాల్‌కు ఆగస్టు 1న శంకుస్థాపన

కమిషనర్లు డాక్టర్ వై శ్రీనివాసరావు, డాక్టర్ వి సన్యాసిరావు, పట్టణ ప్రణాళిక అధికారి సునీత, ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు, పర్యవేక్షక ఇంజనీర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### జగనన్నకు చెబుదాం అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలి

సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో 335 విజ్ఞప్తులు అందాయి. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ ఎస్ శ్రీనివాసమూర్తి, ఆర్డిఓ హుస్సేన్ సాహెబ్ , పోలీస్ అధికారులు , మున్సిపల్ అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 20 మంది ఎక్కాల్సిన పడవలో 50 మంది.. బోల్తా పడి 15 మంది దుర్మరణం

జకార్తా: ఇండోనేషియా లోని సులవెసి ద్వీపంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సామర్థ్యాన్ని మించి ప్రయాణికులను ఎక్కించడంతో ఓ పడవ బోల్తా పడింది. ఈ ఘటనలో 15 మంది దుర్మరణం చెందారు. ఈ బోటు ఆగ్నేయ సులవెసి ప్రావిన్స్‌లో లాంటో గ్రామం నుంచి మరో గ్రామానికి వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.

చెక్కతో చేసిన ఈ బోటులో కేవలం 20 మంది ప్రయాణికులు మాత్రమే వెళ్లగలరు. కానీ, బోటు నిర్వాహకులు దాదాపు 50 మంది వరకు ప్రయాణికులను ఎక్కించినట్లు అధికారులు తెలిపారు. దీంతో బయల్దేరిన కాసేపటికే పడవ బోల్తా పడింది. సమాచారమందుకున్న రెస్క్యూ సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనలో 15 మంది మృతదేహాలను గుర్తించారు. నీటిలో పడిపోయిన ఆరుగురిని సహాయక సిబ్బంది కాపాడగా.. మరో 27 మంది ఈదుకుంటూ బయటకు రాగలిగారు.

ఇండోనేషియా 17వేలకు పైగా దీవుల సముదాయం. ఇక్కడ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లడానికి ఫెర్రీలు, పడవలనే ఎక్కువగా ఉపయోగిస్తారు. అయితే భద్రతా ప్రమాణాలు సరిగా పాటించకపోవడం, సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించడం వంటి కారణాలతో తరచూ ఇక్కడ ప్రమాదాలు జరుగుతుంటాయి. 2018లో సామర్థ్యానికి మించి ఓ పడవలో 200 మంది ప్రయాణించడంతో అది బోల్తా పడింది. ఆ ఘటనలో 167 మంది ప్రాణాలు కోల్పోయారు.

## "డయల్ యువర్ మేయర్" కు 14, "జగనన్న కు చెబుదాం"కు 108 వినతులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** "డయల్ యువర్ మేయర్" కు 14, "జగనన్నకు చెబుదాం"కు 108 అర్జీలు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో "డయల్ యువర్ మేయర్", "జగనన్నకు చెబుదాం(స్పందన)" కార్యక్రమాలలో కమిషనర్ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ "డయల్ యువర్ మేయర్" కార్యక్రమంలో 14 ఫోన్ కాల్స్ వచ్చాయని వాటిలో విభాగాల వారీగా ఇంజినీరింగ్ కు 6, టౌన్ ప్లానింగ్ కు 3, పబ్లిక్ హెల్త్ కు 2, యుసిడి కు 3 వచ్చాయి. "జగనన్న కు చెబుదాం" లో మొత్తం 108 ఫిర్యాదులు వచ్చాయని, వాటిలో ఒకటవ జోన్ కు 1, రెండవ జోన్ కు 14, మూడువ జోన్ కు 18, నాల్గవ జోన్ కు 14, ఐదవ జోన్ కు 15, ఆరువ జోనుకు 17, ఎనిమిదివ జోన్ కు 12, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 17 ఫిర్యాదులు, మొత్తము 108 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వీటిలో పరిపాలన %ం% అక్కౌంట్స్ కు 7, రెవెన్యూ కు 15, పబ్లిక్ హెల్త్ కు 8, టౌన్ ప్లానింగ్ కు 36, ఇంజినీరింగ్ కు 30, హార్టికల్చర్ కు 2, యుసిడి కు 10 ఫిర్యాదులు వచ్చాయి, వాటిని పరిశీలించి ఆ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ప్రతి సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న "జగనన్న కు చెబుదాం" కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరిస్తున్న వినతులు, సలహాల అంశాలపై ఆయా విభాగాధిపతులు చేపట్టిన చర్యలకు సంబంధించి వివరాలతో కూడిన సమాచారంతో..., తరువాత వారం వచ్చే "జగనన్న కు చెబుదాం" కార్యక్రమానికి ముందుగా సమర్పించవలసిన వివరాలుతో ఆయా విభాగాధిపతులు సిద్ధం చేయాలని కమిషనర్ తెలిపారు. ఆయా వివరాలను తరువాత వారంలో సమర్పించడం వలన నిర్ణీత సమయంలో ఎన్ని సమస్యలు పరిష్కారం అవుతున్నదీ, లేనిదీ తెలుసుకోవడానికి వీలుగా ఉంటుందని ఆయన అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డాక్టర్ వై. శ్రీనివాస రావు, డాక్టర్ వి సన్యాసి రావు, ఎస్ ఎస్ వర్మ, ప్రధాన ఇంజినీర్ రవికృష్ణ రాజు, సిఎంఓహెచ్ డాక్టర్ నరేష్ కుమార్, కార్యదర్శి నల్లనయ్య, పట్టణ ప్రణాళిక అధికారి సునీత, డిసి(రెవెన్యు) ఫణిరామ్, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రావు, ఎఫ్.ఎ %ం% ఎ.ఓ మల్లికాంబ, డిపిఓ చంద్రిక, జోనల్ కమిషనర్ సూర్య కళ, పర్యవేక్షక ఇంజినీర్లు కెవిఎన్ రవి, వినయ్ కుమార్, వేణుగోపాల రావు, కృష్ణారావు, గోవింద రావు, రామ్మోహన్ రావు, డిపిఓ చక్రధర్, డిఇఓ శ్రీనివాసు, డిసిపిలు, ఎసిపిలు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శిష్టకరణాలు ఓబీసీ సాధనకు ప్రతి ఒక్కరి కృషి చేయాలి



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** శిష్టకరణాలకు ఓబీసీ సాధనకు ప్రతి ఒక్కరు ఎంతో కృషి చేస్తున్నారని, త్వర లోనే ఓబీసీ సాధ్యమవుతుందని ఎంతో ఆశతో ఉన్నామని శిష్టకరణాలు రాష్ట్ర ఉ పాధ్యక్షుడు శేఖరమంత్రి శ్రీనివాసరావు అన్నారు. కూర్మన్నపాలెం శిష్టకరణాల అసోసియేషన్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎంతో కాలంగా శిష్టకరణాలకు ఓబీసీ సాధనకు ఎంతో మంది ప్రముఖులు కృషి చేస్తున్నారని, కానీ ఇప్పుడు ఓ ముందడుగు పడిందన్నారు. ఇది మంచి శుభపరి ణామన్నారు. శిష్టకరణాల ఐక్యతతో సాధ్యపడుతుందన్నారు. కూర్మన్నపాలెం అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు ఎంతో విశేషమైనవ న్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావా లని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్యదర్శి డి. సత్యారావు, అధ్యక్షుడు గంగ వరం గోపి, ప్రతినిధులు ఎంపీ.జనార్ధన్ రావు, ఎం.నరసింహారావు, డి. గురునాధ రావు, కె.రామచంద్రరావు, పి.పార్వతేశ్వరరావు, ప్రసాదరావు, ఎస్. కిషోరకుమార్ పాల్గొన్నారు.

## ఏలూరులో తెలుగు పంచాంగకర్తల సమావేశం



సంఘం అధ్యక్షులు బుట్టే వీరభద్ర సిద్ధాంతిని సత్కరిస్తున్న పంచాంగ పండితులు




బాణాల సిద్ధాంతిని సత్కరిస్తున్న ఈఓ ఆజాద్

**ఏలూరు, (విశాఖ సమాచారమ్):** ఏలూరులో తెలుగు పంచాంగకర్తల సంఘం సమావేశం అధ్యక్షులు బుట్టే వీరభద్రసిద్ధాంతి ఆదివారం నాడు నిర్వహించారు. రానున్న 'క్రోధి' నామ సంవత్సరంలో జరుగు పండుగలు, ముఖ్య తిథులను నిర్ణయించే సమీక్ష జరిగింది. ఈ సమీక్షలో ప్రఖ్యాత పంచాంగకర్తలు పీస పాటి బాలశంకర వరప్రసాద్ సిద్ధాంతి (ఇరగవరం), కాశీభట్ల కృష్ణప్రసాద్ శాస్త్రి (ఏలూరు), పిడపర్తి వీరేశ్వర శాస్త్రి (కొడగట్లపల్లి)లను పంచాంగ శాస్త్రవేత్తలు ఘనంగా సత్కరించారు.

కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయ శాఖామాత్యులు కొట్టు సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కమిషనర్ సత్యనారాయణ కూడా పాల్గొని పంచాంగ రచనలో విధానాలను, గణాంకాలను, గుణకార వ్యవహారాలను, ముహూర్త నిర్దేశ పద్ధతులను గురించి పండితులను అడిగి తెలుసుకున్నారు. అన్నవరం దేవస్థానం కార్య నిర్వహణాధికారి చంద్రశేఖర ఆజాద్ బుట్టే సిద్ధాంతిని, మరికొందరు పంచాంగ కర్తలను సత్కరిం చారు. ముఖ్యంగా మురమళ్లకు చెందిన బాణాల శివశంకర వరప్రసాద్ సిద్ధాంతిని ఆజాద్ ఘనంగా సత్కరించారు. సుమారు 80 మంది పంచాంగ పండితులు ఈ కార్యక్రమంలో పాల్గొ న్నారు. అయితే కొన్ని ముహూర్తాల విషయంలో ఏకాభిప్రాయానికి రాలేక పోవడంతో మరొక సమావేశం నిర్వహిం చాలని నిర్ణయించారు.

## పంచకర్లను అభినందించిన కాపు సంక్షేమ సేవా అధ్యక్షులు,నాయకులు



**కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్):** వైసిపి పార్టీ నుండి బయటకు వచ్చి జనసేన పార్టీలో జాయిన్ అయిన పంచకర్ల రమేష్ బాబుని సీతమ్మధారలో ఆయన నివాసంలో విశాఖపట్నం కాపు సంక్షేమ సేన అధ్యక్షులు మరియు ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జి గుర్రాల శ్రీనివాస్ అధ్వర్యంలో కాపు సంక్షేమ సేన నాయకులు మరియు అభిమానులు పంచకర్ల రమేష్ బాబుని కలిసి ఆయనతో పలు అంశాలను చర్చించడం జరిగినది.

పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ జనసేన పార్టీలోకి రావడం నా సొంత ఇంటికి వచ్చినంత ఆనందంగా ఉంది. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పని చేయడానికి చాలా గర్వంగా భావిస్తు న్నాను. రాబోవు ఎన్నికలలో జనసేన పార్టీ గెలుపునకు నా వంతు కృషిచేసి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు మీ అందరి సహకారంతో ముందుకు వెళ్తాను అని చెప్పారు.

అనంతరం గుర్రాల శ్రీనివాస్ కురెళ్ళ సూర్య ప్రకాష్ శాలువాలు కప్పి సన్మానించారు.

ఈ కార్యక్రమంలో కాపు సంక్షేమ సేన ఉపాధ్యక్షులు బడా రమేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి పాటి శివ, సిటీ వైస్ ప్రెసిడెంట్ కురెళ్ళ సూర్య ప్రకాష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ తుమ్మల త్రినాథ్ , ఉత్తర నియోజకవర్గం ఇంచార్జ్ ఆళ్ళ మురళీకృష్ణ, దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జి ఆకుల రాజు, తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి యడ్లపల్లి వరప్రసాద్, సిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేంద్ర రావు (మహి) ,గాజువాక కరణం కనకారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏడిద భార్గవ్ , సిటీ యూత్ ప్రెసిడెంట్ దామోదర్ ,సోషల్ మీడియా ఇన్చార్జ్ భార్గవ్ వంశీ, సెక్రటరీ పిసిని సురేషు నాయుడు, 28వార్డ్ అధ్యక్షులు గుర్రం కనకారావు పలువురు వార్డు అధ్యక్షులు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని పంచకర్ల రమేష్ బాబుకి అభినందనలు తెలియజేశారు .

### పంచాంగం

మంగళవారం 25-07-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షరుతువు
అధిక శ్రావణ మాసం

**తిథి : శు. నవమి ఉ. 09.46**

**నక్షత్రం : చిత్త రా. 08.23**

**వర్జ్యం : రా. 02.19 ల 03.55**

## జడ్పీ విరాళాల గ్రాంట్ నుంచి ఆర్థిక సాయం అందించిన జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



విజయనగరం: అనారోగ్యంతో బాధపడుతున్న గుర్ల మండలం ఎస్ ఎస్ ఆర్ పేట గ్రామానికి చెందిన నక్కల అప్పన్నకు 40 వేల రూపాయలు మరియు విజయనగరం మండలం జొన్నవలస గ్రామానికి చెందిన అట్టాడ రవితేజ తండ్రి రాముకు 25 వేల రూపాయలు వైద్య ఖర్చుల నిమిత్తం జిల్లా పరిషత్ విరాళాలు గ్రాంట్ కింద ఆర్థిక సాయం చెక్కును ఈరోజు జిల్లా పరిషత్ చైర్మన్ వారి కార్యాలయంలో గౌరవ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) గారు అందజేశారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ ఇంచార్జ్ సీఈవో రాజకుమార్, పలాస వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు కె వి సూర్యనారాయణ రాజు, జడ్పీటీసీ శిర అప్పలనాయుడు, ఎంపీపీ ప్రతినిధి పొట్నూరు సన్యాసి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అరశినగుండి జలపాతంలో కొట్టుకుపోయిన యువకుడు

దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు తీవ్ర రూపం దాల్చాయి. రుతుపవనాల ప్రభావంతో అన్ని రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. కర్ణాటకలో నైరుతి రుతుపవనాల ప్రభావంతో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో నిన్న, ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా కురిసిన వర్షంతో చెరువులు, వాగులు, నదిపరివాహక ప్రాంతాల్లో వరద ఉప్పొంగి ప్రవహిస్తోంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆదివారం బైందూరు తాలూకాలోని కొల్లూరు సమీపంలోని అరశినగుండి జలపాతాన్ని వీక్షిస్తున్న ఓ యువకుడు ప్రమాదవశాత్తు నీటిలో పడి కొట్టుకుపోయాడు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, కొల్లూరు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. మృతుడు భద్రావతికి చెందిన శరత్‌కుమార్‌గా గుర్తించామని, ఘటన జరిగినప్పుడు అతడు బండరాయి అంచున నిలబడి ఉన్నాడని తెలిపారు. కాగా, యువకుడు బండరాయిపై నిలబడి నీటి ప్రవహ దృశ్యాలను చూస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీడియోలో యువకుడు అప్పటి వరకు బండరాయిపై నిలబడి ఉన్నాడు. ఉప్పొంగి ప్రవహిస్తున్న నీటిని చూస్తూ ఆనందపడుతున్నాడు. అలా చూస్తుండగానే అనుకోని ఘటన చోటు చేసుకుంది. ఊహించని విధంగా అతడు ఒక్కసారిగా జారి నీళ్లలో పడి కొట్టుకుపోయాడు. పరీవాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో సుబ్రహ్మణ్యం సమీపంలోని హైవే జలమయమైంది. చాలా మంది కళాశాల విద్యార్థులు తమ సెమిస్టర్ పరీక్షలు రాయడానికి కాలేజీకి హాజరయ్యేందుకు వరదల కారణంగా రోడ్డు దాటలేకపోయారు. ఈ ప్రాంతంలో భారీ వర్షాల కారణంగా అనేక మంది విద్యార్థులు మంగళూరు యూనివర్సిటీ పరీక్షలను వాయిదా వేయాలని కోరారు.

## ఎంఎస్ఎంఈల మధ్య డిజిటల్ స్వీకరణను ప్రోత్సహించడానికి తమ అత్యున్నత శ్రేణి సెల్లర్

**బెంగళూరు, (విశాఖ సమాచారమ్):** భారతదేశంలోని స్వదేశీ ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్, దేశవ్యాప్తంగా ఎంఎస్ఎంఈ వృద్ధిని బలోపేతం చేసే లక్ష్యంతో మెరుగైన విక్రేత-కేంద్రీకృత విధానాలతో మరింత సమగ్రమైన విక్రేత పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించే దిశగా తన ప్రయత్నాలను మెరుగుపరిచింది. 'ఫ్లిప్‌కార్ట్ ఎడ్జ్' కార్యక్రమం కింద ఈ పాలసీలు 2022లో వేసిన పునాదిపై ఆధారపడి ఉంటాయి. ఈ ప్రోగ్రామ్ ఆన్‌లైన్ వ్యాపార అవకాశాన్ని ఉపయోగించుకోవడంలో మరియు ఫ్లిప్‌కార్ట్ ప్లాట్‌ఫారమ్‌లో వ్యాపారాన్ని సులభతరం చేయడంలో వ్యాపారాలకు సహాయం చేయడంపై గట్టిగా దృష్టి పెడుతుంది. ఈ విధానాల అమలుతో, ఆన్‌లైన్ విక్రేత పర్యావరణ వ్యవస్థ ఇ-కామర్స్ అందించే అపారమైన సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడం ద్వారా దాని తదుపరి దశ వృద్ధిని ప్రారంభిస్తోంది.

ధరల సిఫార్సులు, ప్రమోషన్‌లు, రివార్డ్‌ల ప్లాట్‌ఫారమ్, ఫుల్ ఫిల్‌మెంట్ మరియు స్పీడ్ ఇనిషియేటివ్‌లు , గైడెన్స్ అసిస్టెన్స్‌తో సహా కొత్త ఫీచర్‌ల ద్వారా మెరుగైన స్పష్టత, నియంత్రణ మరియు పారదర్శకతతో విక్రేత పర్యావరణ వ్యవస్థను శక్తివంతం చేయడం కొత్త పాలసీలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఇవి ఫ్లిప్ కార్ట్ వేదికపై వ్యాపార కార్యకలాపాల సస్టైనబిలిటీ మరియు వ్యయ సామర్థ్యం మెరుగుపరచడంలో కూడా సహాయ పడతాయి.

ఫ్లిప్‌కార్ట్ వైస్ ప్రెసిడెంట్ మరియు మార్కెట్‌ప్లేస్ హెడ్ రాకేష్ కృష్ణన్ మాట్లాడుతూ, "భారతదేశం యొక్క స్వదేశీ ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్‌గా, మా ప్లాట్‌ఫారమ్‌లో వ్యాపారాల విజయం మరియు శ్రేయస్సుకు దోహదపడే విధానాలను ఆవిష్కరించడం, అభివృద్ధి చేయడం మరియు పరిచయం చేయటానికి మేము నిరంతర ప్రయత్నం చేస్తుంటాము. మా ఉత్తమ-శ్రేణి పరిష్కారాల ద్వారా మా ప్లాట్‌ఫారమ్‌లోని వ్యాపారాల కోసం డిజిటల్ పరివర్తనను మరింత సౌకర్యవంతంగా మరియు శ్రమ లేకుండా చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము.

# విశాఖ సమాచారమ్

మంగళవారం 25-07-2023


## భావి భారత పౌరులెలా ప్రవర్తిస్తున్నారు?

క్రమశిక్షణకు మారుపేరుగా ఉండే పాఠశాలల్లో విద్యార్థుల హెయిర్ స్టైల్ పై, వారి నడవడికపై ఎన్నిసార్లు హెచ్చరించినా, వారిప్రవర్తనలో మార్పు రావడం లేదు. ఉపాధ్యాయులు చూస్తూ, ఏమిచేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటున్నారు.

తల్లిదండ్రులకు తమ పిల్లలపై శ్రద్ధ, నియంత్రణ లేకపోతే ఇలానే తయారవుతారు.

క్రమశిక్షణ మాటలతో రాదు. కొద్దిపాటి దండన, భయభక్తులు ఉంటేనే వస్తుంది.

పిల్లలకి బడిలో భయంలేదు. ఇంట్లో భయం లేదు. అందుచేతనే సమాజం ఈరోజు భయభ్రాంతులకి గురి అవుతున్నది. వాళ్ళే ఈ రోజుల్లో రౌడీలుగా తిరుగుతున్నారు. అభం శుభం తెలియని వాళ్ళని పొట్టన పెట్టుకుంటున్నారు.

గురువుని గౌరవించని సమాజం వినాశనానికి గురవుతుంది. ఇది నిజం.

గురువంటే భయం లేదు, గౌరవం లేదు. ఇక చదువు, సంస్కారం ఎట్లా వస్తుంది?

కొట్టొద్దు!తిట్టొద్దు! బడికి రానివాడ్ని ఎందుకు రావట్లేదు అని అడగొద్దు! చదవాలని, హోమ్ వర్క్ అని, కొట్టినా తిట్టినా టీచర్లదే తప్పు! ఒకవేళ కొట్టినచో బడి ముందు ధర్నా! టీచర్ పై దాడి! పోలీస్ కేసు!

6వ తరగతి నుండే కటింగు స్టైలు, చినిగినజీన్స్ గోడల మీద కూర్చోవడం. వెళ్ళేవారిని వచ్చేవారిని కామెంట్స్ చేయడం. అరేయ్ సార్ వస్తున్నాడురా! అని అంటే, వస్తే రానియ్ అనే పరిస్థితి.

దరిద్రం ఏంటంటే, కొంతమంది తల్లిదండ్రులే మావాడు చదవకున్నా ఏమికాదు, మావాడిని మాత్రం కొట్టవద్దు అంటున్నారు.

ఇంకొక విషయం ఏమిటంటే ఎవరు బాబూ నీకు కటింగ్ చేయించినది అంటే మా నాన్న సార్ అంటున్నారు.

ఇదే అలుసుగా పిల్లలు టీచర్ ఏదన్నా అనగానే పోలీస్ స్టేషన్ కు పోతున్నారు.

పెన్ను ఉంటే పుస్తకం ఉండదు, పుస్తకం వుంటే పెన్ను వుండదు. కొనరు, తెచ్చుకోరు. భయం ఉండాలని రెండు దెబ్బలు వేద్దామంటే ఎటునుంచి పోయి ఎటువస్తుందో అని భయం. ఇవన్నీ చూస్తుంటే పిల్లలకంటే సార్లకే భయం ఎక్కువగా వుంది.

కొట్టకుండా, తిట్టకుండా, భయం లేకుండా చదువు వస్తుందా?

స్కూల్లో తప్పుచేసినా కొట్టకూడదు, తిట్టకూడదు, కనీసం మందలించ కూడదు. ప్రేమతో చెప్పాలట. ఇదెలా సాధ్యం?

మరి సమాజం ఎందుకు అలా చేయదు? మొదటి తప్పేకదా అని ఊరుకుంటుందా?

మంచి నేర్పేవాళ్ళకి (స్కూల్లో) హక్కులుండవు. ప్రవర్తన మార్చుకో అని టీచర్ చిన్నప్పుడే కొడితే నేరం. వాడు పెద్దయ్యాక అదే తప్పు చేస్తే ఫలితం అనుభవిస్తాడు.

పిల్లల్లో మార్పు కేవలం ఉపాధ్యాయులతోనే జరుగుతుంది. ఎక్కడో... ఒకటో అరో... ఒకరిద్దరు టీచర్లు చేసిన తప్పులకు, అందరి ఉపాధ్యాయులకు ఆపాదించవద్దు. 99శాతం టీచర్లు పిల్లలు బాగుండాలనే వ్యవహరిస్తారు. ఇది యదార్థం. ఇకనైనా ప్రతీ చిన్న విషయానికి టీచర్లను నిందించవలదు.

## ఎట్టిపరిస్థితుల్లోనూ గన్నవరం నుంచే పోటీ చేస్తా: యార్లగడ్డ వెంకట్రావు

**హనుమాన్ జంక్షన్:** వైకాపా సీనియర్ నేత దుట్టా రామచంద్రరావుతో ఆ పార్టీ నేత యార్లగడ్డ వెంకట్రావుభేటీ అయ్యారు. ఓ కేసు విషయమై కోర్టు వాయిదాకు వెళ్తూ.. హనుమాన్ జంక్షన్‌లో పార్టీ నాయకులతో ఆయన సమావేశమయ్యారు. తాను తెదేపాలోకి వెళ్లే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా కార్యకర్తలతో యార్లగడ్డ స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో వైకాపా పార్టీ నుంచి.. లేదా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసే విషయంపై సందిగ్ధంలో ఉన్నట్లు చెప్పారు. సీఎం జగన్‌తో సమావేశం అనంతరం దీనిపై నిర్ణయం వెల్లడిస్తానని తెలిపారు. అనివార్య కారణాలతోనే 2019 ఎన్నికల తర్వాత నియోజకవర్గ కార్యకర్తలకు దూరంగా ఉన్నానని పేర్కొన్నారు. ఈసారి ఎట్టిపరిస్థితుల్లోనూ గన్నవరం నుంచే పోటీ చేస్తానని కార్యకర్తలకు వెంకట్రావు తేల్చి చెప్పారు.

### విజయవాడ, తిరుపతి ఎయిర్‌పోర్టుల్లో

## కార్గో ఆపరేషన్స్ నిలిపివేత

**న్యూఢిల్లీ:** విజయవాడ, తిరుపతి విమానాశ్రయాల్లో డొమెస్టిక్ ఎయిర్ కార్గో కార్యకలాపాలను నిలిపివేసినట్లు పౌరవిమానయాన శాఖ సహాయ మంత్రి వి.కే సింగ్ స్పష్టం చేశారు. రాజ్యసభలో సోమవారం వి.విజయసాయి రెడ్డి ప్రశ్నకు ఆయన రాతపూర్వకంగా జవాబు ఇస్తూ తిరుపతి ఎయిర్‌పోర్ట్‌లో ఎయిర్ కార్గో రెగ్యులేటెడ్ ఏజెంట్ అభ్యర్థన మేరకు అవుట్ బౌండ్ డొమెస్టిక్ ఎయిర్ కార్గో కార్యకలాపాలను నిలిపివేసినట్లు చెప్పారు. అలాగే అన్ని ఎయిర్‌పోర్ట్‌లలో కామన్ యూజర్ డొమెస్టిక్ ఎయిర్ కార్గో టెర్మినల్ (సీయూడీసీటీ) కార్యకలాపాలను నిలిపివేయాలని బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ (బీసీఏఎస్) తీసుకున్న నిర్ణయం కారణంగావిజయవాడ విమానాశ్రమంలో సైతం డొమెస్టిక్ ఎయిర్ కార్గో కార్యకలాపాలను నిలిపివేసినట్లు మంత్రి వివరించారు. విశాఖ విమానాశ్రయం నుంచి మాత్రం అన్ని కార్గో కార్యకలాపాలు యధావిధిగా కొనసాగుతున్నట్లు మంత్రి తెలిపారు. డొమెస్టిక్ ఎయిర్‌కార్గోను స్వయంగా హాండిల్ చేస్తామంటూ ఇండిగో ఎయిర్‌లైన్స్‌ను నిర్వహిస్తున్న ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ సంస్థ ముందుకు వచ్చినందున దీనిపై ప్రతిపాదనలను సమర్పించవలసిందిగా బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ విజయవాడ, తిరుపతి ఎయిర్‌పోర్ట్ అధికారులను కోరినట్లు మంత్రి తెలిపారు.

## కార్గిల్ హీరోకు ఇండిగో అపూర్వ గౌరవం..



కార్గిల్ యుద్ధంలో ఎందో ధైర్యాన్ని ప్రదర్శించి శత్రుమూకలను హతమార్చిన వీరుడికి ఇండిగో అపూర్వ స్వాగతం పలికింది. ఆయన గురించి విమానంలో ప్రత్యేక ప్రకటన చేశారు.

దేశ రక్షణ కోసం ప్రాణాలకు తెగించి శత్రువులతో పోరాడిన యుద్ధ వీరుడికి ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో అపూర్వ స్వాగతం పలికింది. ఆయన పోరాటానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ చిరు కానుకతో సత్కరించింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది.

పరమ్ వీర్ చక్ర అవార్డు గ్రహీత సుబేదార్ మేజర్ సంజయ్ కుమార్ పుణె వెళ్లే ఇండిగో విమానంలో ప్రయాణించారు. దీంతో విమానం టేకాఫ్‌కు ముందు ఆయనను గౌరవిస్తూ కెప్టెన్ ప్రత్యేక అనౌన్స్‌మెంట్ చేశారు. "ఈ రోజు విమానంలో మనతో పాటు ప్రత్యేక వ్యక్తి కూడా ఉన్నారు. ఆయనే పరమ్ వీర్ చక్ర అవార్డు గ్రహీత సుబేదార్ మేజర్ సంజయ్ కుమార్. యుద్ధ వీరుల ధైర్యసాహసాలకు ఇచ్చే అత్యున్నత గ్యాలెంట్రీ అవార్డు ఇది. భారత చరిత్రలో ఇప్పటివరకు కేవలం 21 మంది మాత్రమే ఈ గౌరవాన్ని అందుకున్నారు" అని కెప్టెన్ చెప్పడంతో తోటి ప్రయాణికులంతా చప్పట్లతో ఆయనను అభినందించారు.

అనంతరం సుబేదార్ మేజర్ సంజయ్ కుమార్ దేశానికి అందించిన సేవలను కూడా కెప్టెన్ వివరించారు. "1999 జులై 4న జమ్మూకశ్మీర్ రైఫిల్స్ 13వ బెటాలియన్ సభ్యుడిగా ఉన్న సంజయ్ కుమార్ కార్గిల్ యుద్ధంలో తీవ్రంగా పోరాడారు. శత్రువుల దాడిలో ఆయన ఛాతీపై రెండు బులెట్లు దూసుకెళ్లాయి. ముంజేతిపైనా బులెట్ గాయమైంది. అయినా ఆయన వెనకడుగు వేయలేదు. శరీరం నుంచి రక్తం ధారలై కారుతున్నా.. శత్రువుల బంకర్‌లోకి వెళ్లి పాక్ సైనికులను హతమార్చారు" అని కెప్టెన్ ఆయన సేవలను కొనియాడారు. ప్రయాణికులంతా చప్పట్లతో ఆయనను గౌరవించగా.. ఇండిగో సిబ్బంది చిరు కానుకను అందించి ఆయనను సత్కరించారు.

ఇందుకు సంబంధించిన వీడియోను ఇండిగో తమ ట్విటర్ ఖాతాలో షేర్ చేసింది. "హీరోతో కలిసి విమాన ప్రయాణం" అని రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ వీడియో నెటిజన్లను ఆకట్టుకుంటోంది. 'సుబేదార్ మేజర్ సంజయ్ కుమార్ ధైర్య సాహసాలకు శతకోటి వందనాలు' అని నెటిజన్లు కొనియాడుతున్నారు.

హిమాచల్ ప్రదేశ్‌లో జన్మించిన సంజయ్ కుమార్ ఆర్మీలో చేరి విశేష సేవలందించారు. ఆయన ధైర్య సాహసాలకు ప్రతీకగా అత్యున్నత సైనిక పురస్కారాన్ని అందుకున్నారు. గతేడాది ఆయన్ను సుబేదార్ మేజర్ ర్యాంక్‌కు ప్రమోట్ చేశారు. ప్రస్తుతం పుణె సమీపంలోని నేషనల్ డిఫెన్స్ అకాడమీలో ఆయన విధులు నిర్వర్తిస్తున్నారు.

## వినియోగదారుల చట్టంపై అవగాహన కల్పించాలి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వినియోగదారుల హక్కులు, భద్రత, వస్తు నాణ్యతా ప్రమాణాలు, వినియోగదారుల రక్షణ చట్టంపై ప్రభుత్వ ఆదేశాల మేరకు తక్షణం అవగాహన సదస్సులు నిర్వహించాలని జిల్లాలోని వినియోగదారుల సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ సోమవారం జిల్లా కలక్టర్, జాయింట్ కలక్టర్‌లను కలసి వినతిపత్రం అందజేశారు. అనంతరం విలేఖర్లతో ఆయన మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టంకు ప్రచారం కల్పించడం కోసం జాయింట్ కలక్టర్‌ను నోడలాఫీసర్‌గా నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వు వెలువడి రెండు నెలలు దాటినా అమలుకు నోచుకోలేదని, వినియోగదారుల రక్షణ మండలి సమావేశాలు ఏడాదిగా జరగలేదని, దీనివల్ల నిత్యావసర సరుకుల అధిక ధరల నియంత్రణపై సమీక్ష లేకపోవడంతో అక్రమార్కులు దోపిడీలు యధేచ్ఛగా సాగుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ ఉత్తర్వు వెలువడి ఏడు నెలలు దాటినా జిల్లాలోని మండలాల్లో వినియోగదారుల సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయలేదని, ఆహార భద్రత చట్టం అమలు, ఫిర్యాదుల స్వీకరణ, జిల్లా సమస్యల పరిష్కార అధికారి వివరాలను ప్రజలకు కనిపించేలా బోర్డులను జిల్లా, ఏఎస్‌వో, రేషన్ డిపో, తహశీల్దార్, ఆర్డీవో కార్యాలయాల వద్ద ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జారీ చేసిన వినియోగదారుల సంఘాల నిర్వాహకుల నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని కాండ్రేగుల వెంకటరమణ కోరారు. ఆయన వెంట కన్స్యూమర్ రైట్స్ సేఫ్‌గార్డింగ్ సొసైటీ అధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ, వినియోగదారుల సంక్షేమ సంఘం కార్యదర్శి టి.వి.రమణ (చోడవరం), మునగపాక వినియోగదారుల సంఘం సహాయ కార్యదర్శి బి.జగ్గఅప్పారావు (మునగపాక) తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి కారు నడిపిన మహిళా మంత్రి



న్యూజిలాండ్ మంత్రి ఒకరు మద్యం తాగి రోడ్డు ప్రమాదానికి కారణమయ్యారు. ఆ తర్వాత పోలీసులకు ఏమాత్రం సహకరించకుండా ఇబ్బంది పెట్టారు. చివరికి మంత్రి పదవి కోల్పోయారు.ఆమె ఓ దేశ న్యాయశాఖ మంత్రి. మద్యం తాగి కారు డ్రైవింగ్ చేస్తూ ప్రమాదానికి కారణం అయ్యారు. అక్కడికి చేరుకొన్న పోలీసులు బ్రీతింగ్ పరీక్ష నిర్వహించగా ఆమె మోతాదుకు మించి మద్యం తాగినట్లు గుర్తించారు. ఈ క్రమంలో ఆమెను అరెస్టు చేయబోగా.. తీవ్రంగా ప్రతిఘటించారు. కానీ, పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేశారు. విషయం గుప్పుమనడంతో చివరికి పదవికి రాజీనామా చేశారు. ఈ ఘటన న్యూజిలాండ్‌లో చోటు చేసుకొంది.

న్యూజిలాండ్ న్యాయశాఖ మంత్రి కిరి అలెన్‌ను తాజాగా పోలీసులు అరెస్టు చేశారు. దీంతో ఆమె పదవికి రాజీనామా చేశారు. ఆదివారం రాత్రి మద్యం తాగి కారును అతివేగంగా నడిపారు. దీంతో ఓ పార్కింగ్‌లోని వాహనాలను ఆమె కారు ఢీకొంది. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకొని పరీక్షించగా ఆమె మద్యం తాగినట్లు తేలింది. దీనికి తోడు ఆమె అరెస్టుకు సహకరించలేదు. చివరికి ఆమెను పోలీస్ స్టేషన్‌కు తరలించి నాలుగు గంటలపాటు ఉంచారు. తాజాగా ఆమె కోర్టులో కేసును ఎదుర్కోవాల్సి ఉంది. ఈ కారణంగా ఆమె సోమవారం పదవికి రాజీనామా చేశారు.ప్రధాని క్రిస్ హిప్కిన్స్ సోమవారం ఉదయం అలెన్‌తో మాట్లాడారు. ఆమె మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారని.. మంత్రిగా విధులు నిర్వహించేందుకు తగినంత ఫిట్‌గా లేరని పేర్కొన్నారు. న్యాయశాఖ మంత్రి క్రిమినల్ కేసులో ఇరుక్కోవడం సహించరానిదన్నారు. దీంతో అలెన్ రాజీనామా చేయడానికి అంగీకరించారు. పార్లమెంట్ సభ్యురాలిగా మాత్రం ఆమె కొనసాగుతారు.

లేబర్ పార్టీలో 39 ఏళ్ల అలెన్ చాలా వేగంగా ఎదిగారు. కానీ, ఇటీవల కాలంలో ఆమె తన జీవిత భాగస్వామి నుంచి విడిపోయారు. అప్పటి నుంచి ఆమె తీరు మారిపోయింది. తన బృందంలోని ఉద్యోగులతో కూడా ఆమె ప్రవర్తన సరిగా ఉండటం లేదనే ఆరోపణలున్నాయి. దీనిపై ప్రధాని హిప్కిన్స్ మాట్లాడుతూ.. అలెన్‌ను చూస్తే బాధగా అనిపించిందని.. ఆమె చాలా ప్రతిభావంతురాలని పేర్కొన్నారు. ఆమె కొన్ని సమస్యలతో పోరాడుతున్నారని చెప్పారు. హిప్కిన్స్ మంత్రి వర్గంలో పదవి కోల్పోయిన నాలుగో మంత్రి ఆమె. అక్టోబర్ 14 తేదీన న్యూజిలాండ్‌లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ సమయంలో మంత్రుల వివాదాలు, రాజీనామాలు అక్కడి ప్రభుత్వానికి తలనొప్పిగా మారాయి.

## ఏసీఏపై రాజకీయ క్రీనీడ

విశాఖపట్నం: ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ)తీరు ఎప్పటికప్పుడు వివాదాస్పదమవుతోంది. కార్యవర్గంలో రాజకీయ నేపథ్యం కలిగిన వారు ఉండటం, కొందరి ఇష్టానుసార వ్యవహార శైలి చర్చనీయాంశంగా మారింది. దీంతో క్రికెట్ అభివృద్ధికి అవసరమైన నిర్ణయాలు తీసుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. క్రికెట్‌ను ప్రోత్సహించకుండా నచ్చినట్లు చేస్తున్నారన్న మాట వినిపిస్తోంది. జిల్లాల క్రికెట్ సంఘాలతో చర్చించాల్సిన అంశాలను సైతం పక్కనపెడుతున్నారు. నిబంధనల ఉల్లంఘనపై కొందరు కోర్టును ఆశ్రయించారు. దీంతో ఏసీఏ నిధుల వినియోగంపై న్యాయస్థానం స్టే ఇచ్చింది. రోజు వారి నిర్వహణ ఖర్చులు తప్ప మిగిలిన వాటికి వినియోగించకూడదని ఆదేశించింది.

నచ్చినట్లు ఎన్నికలు: ఇటీవల ఏసీఏ ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహణ తీరుపై అనేక ఆరోపణలు ఉన్నాయి. 2023 ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) సీజన్-2కు గవర్నింగ్ కౌన్సిల్, కౌన్సిల్ సభ్యుల ఎన్నికకు ఎన్నికల అధికారి నియామకం, క్రికెట్ అడ్వయిజరీ కమిటీ (సీఏసీ), ఇతర అంశాలపై తీసుకున్న నిర్ణయాలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు విమర్శలు వచ్చాయి. వాస్తవానికి వీటిని వార్షిక సర్వ సభ్య సమావేశంలో చర్చించాలి. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ప్రత్యేక సమావేశానికి అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు హాజరుకాకపోతే మిగిలిన సభ్యుల్లోని వారిని ఆ సమావేశం వరకు అధ్యక్ష, ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవాలి. ఇక్కడ అలా చేయకుండా సెక్రటరీనే అంతా తానై వ్యవహరించారు. గవర్నింగ్ కౌన్సిల్‌లో ఇద్దరు సభ్యుల నియామకానికి ఎన్నికల అధికారిని 28 రోజుల ముందు ప్రకటించాలి. కేవలం ఆరు రోజుల ముందు నియమించారు. సదరు ఎన్నికల అధికారి ముందుకు రాకున్నా ఒకరిని ఎన్నుకున్నారు. విశ్రాంత డిప్యూటీ కలెక్టరును ఎన్నికల అధికారిగా నియమించడం నిబంధనలకు విరుద్ధం.

అంతా రాజకీయమే: వైకాపా కీలక నేత కనుసన్నల్లో ఏసీఏ కార్యవర్గం నడుస్తోంది. అంతా వారి కుటుంబ సభ్యులు, అనుయాయులతో నిండిపోయింది. 2023-25 కాలానికి ఏసీఏ కార్యవర్గ అధ్యక్షుడిగా పి.శరత్‌చంద్రారెడ్డి ఉన్నారు. ఈయనపై మద్యం కుంభకోణం కేసు నమోదయింది. ఉపాధ్యక్షుడు పి.రోహిత్‌రెడ్డి ఎంపీ విజయసాయిరెడ్డికి అల్లుడు. ఇతని సోదరుడే శరత్‌చంద్రారెడ్డి. కార్యదర్శిగా ఎస్ఆర్ గోపీనాథ్‌రెడ్డి ఉన్నారు. ఈయన కీలక నేతకు సన్నిహితుడు. ట్రెజరర్‌గా వీరి వ్యక్తిగత సంస్థల్లో పనిచేసిన వ్యక్తినే నియమించుకున్నారు. మార్చిలో జరిగిన ఆస్ట్రేలియా, ఇండియా మ్యాచ్ కోసం స్టేడియం కమిటీలో అధికార పార్టీ నేతల కుమారులను నియమించారు. ఆహ్వాన, ఆతిథ్య కమిటీల్లో బాధ్యతలు వైకాపా నేతలకే అప్పగించారు. క్రీడాకారులకు, క్రీడా నేపథ్యం ఉన్న వారిని దూరంగా పెట్టారనే విమర్శలొచ్చాయి. విశాఖకు కీలక టోర్నీలకు సంబంధించిన మ్యాచ్‌లు కేటాయించేలా బీసీసీఐపై ఒత్తిడి తెచ్చే ఆలోచనే ఏసీఏకు కనిపించడం లేదని పలువురు క్రీడాభిమానులు వాపోతున్నారు.



ఏసీఏ నిర్వహించిన ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు అనైతికమని హైకోర్టును ఆశ్రయించాం. అందులో చాలా తప్పులు జరిగాయని తెలియజేయగా పరిశీలించిన న్యాయమూర్తి ఆ నిర్ణయాలపై స్టే ఇచ్చారు. దీనిపై డివిజనల్ బెంచ్‌కు ఏసీఏ అప్పీలు చేయగా.. సింగిల్ జడ్జి తీర్పును సమర్థించడంతో పాటు ఏసీఏలో రోజువారి ఖర్చులు తప్ప మిగిలిన వాటికి డబ్బులు ఖర్చు చేయవద్దంటూ ఆదేశించింది. సుప్రీంకోర్టుకు వెళ్లినా అక్కడా ఎదురుదెబ్బే తగిలింది. ఏసీఏను ఒక సొంత కంపెనీలా మార్చేస్తున్నారు. క్రీడాకారుల కోసం డబ్బు ఖర్చు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుత కార్యవర్గాన్ని తప్పించి అడహాక్ కమిటీ వేయాలని న్యాయస్థానాన్ని అభ్యర్థించాం..

## జనసేన పార్టీనిరసనకు స్పందించిన అధికారులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నరవ రోడ్డు పై నీరు నిలవకుండా చేయమని చేసిన జనసేన నిరసన కు స్పందించిన ప్రభుత్వ అధికారులు, జోనల్ కమిషనర్ నాయుడుతో మాట్లాడుతున్న జనసేన పార్టీ నాయకులు వబ్బిన జనార్ధన్ శ్రీకాంత్. రోడ్లు చెరువును తలపిస్తున్నాయని దీనివల సుమారు 40 గ్రామాలు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సమస్య కోసం వివరించడం జరిగింది, ఇమిడియెట్లీగా నీరు లేకుండా చేయమని అధికారులకు సూచించిన కమిషనర్.

## 27న అనకాపల్లిలో క్యాన్సర్ నివారణ అవగాహన సదస్సు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రపంచ తల, మెడ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఈ నెల 27న గురువారం మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ గౌరీ గ్రంధాలయంలో క్యాన్సర్ నివారణ అవగాహన సదస్సు జరగనున్నదని గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. రొమ్ము, మెడ, తల, గర్భాశయం, పొగాకు సంబంధిత, నోటి తదితర క్యాన్సర్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధిని గుర్తించే మార్గాలు, ప్రమాద కారణాల గురించి సదస్సులో వివరించడం జరుగతుందన్నారు. సదస్సుకు ముఖ్యఅతిధులుగా హోమీ భాబా క్యాన్సర్ హాస్పటల్, పరిశోధనా కేంద్రం (అగనంపూడి) డైరక్టర్ డాక్టర్ ఉమేష్ మహంతశెట్టి, ప్రివెంటివ్ అంకాలజీ విభాగం అధిపతి డాక్టర్ డోల్‌రోసా ఫెర్నాండజ్ హాజరవుతారు. సదస్సుకు 30 ఏళ్లు పైబడిన వారు హాజరు కావచ్చన్నారు. వివరాలకు 92471 66511 మొబైల్ నెంబర్‌ను సంప్రదించాలని కాండ్రేగుల వెంకటరమణ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ఫ్లైఓవర్‌పై నుంచి పడి ద్విచక్రవాహనదారుడు మృతి

**హైదరాబాద్:** నగరంలోని గచ్చిబౌలి బయోడైవర్సిటీ ఫ్లైఓవర్ పైనుంచి పడి వాహనదారుడు మృతి చెందాడు. ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ డివైడర్‌ను ఢీకొన్నారు. దీంతో ఒక ఫ్లైఓవర్ నుంచి మరో ఫ్లైఓవర్ మీదకు పడిపోయారు. ఈ ఘటనలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరిలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందాడు. మరో యువకుడు తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతుడు గచ్చిబౌలిలో నివాసం ఉంటున్న మధు(25)గా పోలీసులు గుర్తించారు. అతివేగమే ప్రమాదానికి కారణం అని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. మధు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు.

## మద్యం మత్తులో బార్‌కు నిప్పు.. 11 మంది మృతి

### మెక్సికోలో ఓ వ్యక్తి దుశ్చర్య

**మెక్సికో సిటీ:** మద్యం మత్తులో ఓ వ్యక్తి చేసిన పని 11 మంది ప్రాణాలను బలిగొంది. మెక్సికోలోని సోనోరా రాష్ట్రంలోని శాన్‌లూయిస్ రియోకొలరాడో నగరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బార్‌కు వెళ్లిన ఓ వ్యక్తి పీకలదాకా మద్యం తాగాడు. అనంతరం బార్‌లోని మహిళలతో అసభ్యంగా ప్రవర్తిస్తుండటంతో.. బార్ భద్రతా సిబ్బంది అతన్ని బయటకు పంపించారు. ఇదే క్రమంలో అతను కొద్దిసేపు సెక్యూరిటీ సిబ్బందితో వాగ్వాదానికి దిగాడు. ఆ తర్వాత అక్కడినుంచి వెళ్లిపోయాడు. కొద్దిసేపటి తర్వాత ఆ వ్యక్తి బార్‌పై పెట్రోల్ బాంబుతో దాడి చేశాడని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దీంతో ఒక్కసారిగా బార్‌లో మంటలు వ్యాపించాయి. బయటకి వెళ్లేందుకు ఒక్కటే దారి ఉండటంతో బాధితులు లోపల చిక్కుకుపోయారు. ఈ ఘటనలో ఆరుగురు మహిళలు సహా 11 మంది మృతి చెందడంతో పాటు, పలువురు గాయపడినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన మొత్తం అక్కడి సీసీటీవీ కెమెరాల్లో రికార్డు కావడంతో.. ఆ వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

# ఈ ఫ్రూట్స్‌ను నానబెట్టి తింటేనే ఎక్కువ ప్రయోజనమట!



ఆరోగ్యకరమైన ఆహార పదార్థాల ప్రస్తావన వచ్చినప్పుడు అందులో కచ్చితంగా డ్రై ఫ్రూట్స్ ఉంటాయి. వీటిని నేరుగా అలాగే తినవచ్చు. దాంతో పాటు వివిధ వంటకాల్లో వీటిని భాగం చేసుకుని తీసుకోవచ్చు. డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి.

ఇందులో వివిధ రకాల పోషకాలు ఆరోగ్యానికి ఎంతో మంచిది. డ్రై ఫ్రూట్స్ శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. అయితే డ్రై ఫ్రూట్స్ నేరుగా తినడం కంటే కూడా రాత్రంతా నానబెట్టి ఉదయమే తింటే ఆరోగ్య ప్రయోజనాలు రెట్టింపు అవుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**బాదం:** బాదంలో విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు, అలాగే ఎసెన్షియల్ ఆయిల్స్ పుష్కలంగా ఉంటాయి. అత్యుత్తమ ఆహారాల్లో బాదం ముందు వరుసలో ఉంటాయి. చర్మాన్ని ఆరోగ్యంగా, మెరుస్తూ ఉండటానికి బాదంలోని పోషకాలు సహాయపడతాయి. బాదంపప్పు గుండె ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తాయి. అయితే బాదం నుంచి ఎక్కువ ప్రయోజనాలు అందుకోవాలంటే వాటిని రాత్రంతా నానబెట్టి మరుసటి రోజు ఉదయం వాటిపై పొట్టు తీసేసి తింటే మరింత ఎక్కువ ప్రయోజనం చేకూరుతుంది.

**వాల్‌నట్స్:** దగ్గు, మలబద్ధకం వంటి సమస్యల నుంచి వాల్‌నట్స్ ఉపశమనం కలిగిస్తాయి. ఈ డ్రై ఫ్రూట్స్ లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ప్రొటీన్లు, మినరల్స్, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. వాల్‌నట్స్ లో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వు ఆమ్లాల పరిమాణం కూడా బరువు తగ్గడంలో సహాయపడతాయి. ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో వాల్‌నట్స్ సమర్థవంతంగా పని చేస్తాయి. అయితే ఈ వాల్‌నట్స్‌ను నానబెట్టుకుని తింటే మరింత ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. రాత్రి పడుకునే ముందు పాలు లేదా నీటిలో వాల్‌నట్స్ నానబెట్టుకోవాలి. మరుసటి రోజు ఉదయం వీటిని తినాలి.

**ఎండుద్రాక్ష:** నానబెట్టి తినే ఎండుద్రాక్ష వల్ల మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎండుద్రాక్ష తింటే వేడి చేస్తుందని చాలా మంది అంటారు. ఎండుద్రాక్షలోని ఈ వేడిని తగ్గించడానికి ఏకైక మార్గం వాటిని నీటిలో నానబెట్టడం. రాత్రి పడుకునే ముందు నీటిలో నానబెట్టి మరుసటి రోజు వీటిని తినడం వల్ల అందులోని పోషకాలు లభిస్తాయి. అలాగే వేడి చేయకుండా కూడా ఉంది.

**అంజీర్:** అంజీర్ పండ్లు చాలా రుచికరంగా ఉండాయి. ఇందులో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఫ్యాట్స్, కొలెస్ట్రాల్, పిండి పదార్థాలు, ఫైబర్, చక్కెర అన్ని సమృద్ధిగా లభిస్తాయి. అంజీర్ తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అంజీర్ తింటే పునరుత్పత్తి ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని వైద్యులు చెబుతారు. పీసీవోఎస్ సమస్యతో బాధపడే వారు అంజీర్లను నీటిలో నానబెట్టి తింటే మంచి ఫలితం ఉంటుంది. ప్రేగు కదలికలు, ఎముకల ఆరోగ్యం మెరుగుపడుతుంది. నానబెట్టిన అంజీర్లను తింటే రక్తంలో చక్కెర స్థాయి నియంత్రణలో ఉంటుంది.

**ఖర్జూరం:** ఖర్జూరాలను పవర్ హౌజ్ లకు వ్యవహరిస్తారు. ఖర్జూరాలు ఖనిజాలు, విటమిన్లతో నిండి ఉంటాయి. ఖర్జూరాల్లో పుష్కలంగా లభించే పొటాషియం నాడీ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఖర్జూరాల్లో ఉండే ఆర్గానిక్ సల్ఫర్ సీజనల్ అలర్జీలను నివారించడంలో సహాయపడుతుంది. నానబెట్టిన ఖర్జూరాలు గుండె సంబంధిత సమస్యలను తగ్గిస్తాయి. నానబెట్టిన ఖర్జూరాలు తింటే హ్యాంగోవర్ కూడా తగ్గుతుంది.

# కాఫీ గురించి అపోహాలు



చాలామంది కాఫీ లేకుండా రోజు ప్రారంభించరు. విదేశాల్లోనే కాదు, భారతీయులు కూడా ఎంతో ప్రేమతో కాఫీ తాగడానికి ఇష్టపడతారు. కొందరికి సింపుల్ గా, మరికొందరు చల్లగా, మరికొందరు కాఫీ తాగడానికి ఇష్టపడతారు. దక్షిణ భారతదేశాన్ని కాఫీకి నిలయం అని కూడా పిలుస్తారు, కానీ దాని చరిత్ర గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. అత్యంత ఇష్టపడే పానీయం అయినప్పటికీ, ప్రజలు కాఫీలను బాగా ఇష్టపడరు. కాఫీ తాగడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి, కానీ అది ఎక్కువగా తీసుకుంటే, దుష్ప్రభావాల భయం ఉంటుంది. మీరు కూడా కాఫీని ఇష్టపడితే, మీరు దాని పురాణం మరియు వాస్తవికతను తెలుసుకోవాలి.

కానీ కాఫీతో సంబంధం ఉన్న కొన్ని సాధారణ అపోహలు ఉన్నాయి, ఇవి తరచుగా ఈ ఆనందం యొక్క సుగంధ మిశ్రమం నుండి మనలను దూరంగా ఉంచుతాయి. మీరు కూడా కాఫీ ప్రియులైతే, కాఫీ గురించి కొన్ని సాధారణ అపోహలను నమ్మడం మానేయండి, తద్వారా మీరు మీ కాఫీని ఒత్తిడి లేకుండా ఆస్వాదించవచ్చు.

**కాఫీని రిఫ్రిజిరేటర్‌లో నిల్వ ఉంచడం వల్ల అది ఎక్కువసేపు ఉంటుంది**

మీరు దానిని చీకటి మరియు పొడి ప్రదేశంలో గాలి చొరబడని కంటైనర్‌లో నిల్వ చేయవచ్చు. మీ కాఫీని రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేయడం వల్ల మీ కాఫీ తడిగా మరియు మసకబారుతుంది, మరియు బీన్స్ మొత్తం నిల్వ చేసినప్పటికీ, కాఫీ చెడు రుచి చూస్తుంది. కాబట్టి దీన్ని కూడా మర్చిపోకండి, ఫ్రిజ్‌లోని శీతల పానీయం మీ కాఫీని ఎక్కువసేపు ఉంచదు. ఇది దాదాపు వ్యతిరేక ప్రభావాన్ని కలిగి ఉంటుంది.

**కాఫీ చేయడానికి మీరు తప్పనిసరిగా వేడినీటిని ఉపయోగించాలి**

వేడినీటి ఉష్ణోగ్రత 100 డిగ్రీలు మరియు అంతకంటే ఎక్కువ ఉంటుంది, కాబట్టి కాఫీని కాయడానికి అవసరమైన నీటి ఉష్ణోగ్రత సుమారు 95 డిగ్రీలు ఉన్నందున మీ కెటిల్‌ను రెండు నిమిషాలు అలాగే ఉంచండి. మీరు స్టవ్ మీద కొన్ని నీటిని మరిగించి, ఆపై కాఫీ మీద ఊదండి. మీ కాఫీ బ్రూయింగ్ ఉష్ణోగ్రత 100 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా ఉంటే, అది మీ కాఫీ గింజలను కాల్చివేస్తుంది మరియు వాటిని చేదుగా చేస్తుంది.

**డార్క్ రోస్ట్ కాఫీలో కెఫీన్ ఎక్కువగా ఉంటుంది**

డార్క్ రోస్ట్ కాఫీలో తేలికపాటి రోస్ట్‌ల కంటే కొంచెం తక్కువ కెఫీన్ ఉంటుంది. కాఫీ గింజలను ఎక్కువసేపు కాల్చినట్లయితే, ఎక్కువ తేమ తొలగించబడుతుంది మరియు కొంత కెఫీన్ తేమతో కరిగిపోతుంది. బీన్స్ యొక్క కాల్చిన కారామెలైజేషన్ కాఫీని మరింత సువాసనగా చేస్తుంది, కానీ కెఫిన్ కంటెంట్‌ను పెంచదు.

**కాఫీ తలనొప్పిని నయం చేస్తుంది**

కాఫీలోని మూలకాలు ఆల్కహాల్ ప్రభావాన్ని తగ్గించవు, బదులుగా అది తలనొప్పిని పెంచుతుంది. దీని వినియోగం రక్తపోటును పెంచుతుంది మరియు మీకు ఇప్పటికే తలనొప్పి ఉంటే, దానిని తగ్గించడానికి బదులుగా, కాఫీ పెరుగుతుంది.

**కాఫీ బరువు తగ్గడానికి సహాయపడుతుంది**

కాఫీ తక్కువ తినడానికి సహాయపడుతుంది. కానీ బరువు తగ్గడం విషయానికి వస్తే, ఇది కేవలం అపోహ మాత్రమే. ఇది మీ జీవక్రియను పెంచడంలో చిన్న భాగాన్ని కలిగి ఉంటుంది. కానీ దీర్ఘకాలంలో బరువు తగ్గడం కేవలం కాఫీ తాగడం వల్ల సాధ్యం కాదు.

**కాఫీ గురించి నిజం**

ఆరోగ్యకరమైన మొత్తంలో కాఫీ మీకు మేలు చేస్తుంది. కాఫీ గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఒక పరిశోధనలో కాఫీ స్ట్రోక్ మరియు డయాబెటిస్‌కు కూడా పరిగణించబడింది.

**పార్కిన్సన్స్ వ్యాధి ప్రమాదాన్ని తగ్గించవచ్చు**

మితంగా కాఫీ తాగడం వల్ల పార్కిన్సన్స్ వ్యాధి మరియు దాని ప్రభావాలు తగ్గుతాయని తేలింది. కెఫిన్ ప్రమాదాన్ని దాదాపు 30 శాతం తగ్గిస్తుందనే వాస్తవాన్ని అనేక పరిశోధనలు వెల్లడించాయి. పార్కిన్సన్స్ మానసిక వ్యాధిని సూచిస్తుంది.

**కాఫీ శారీరక శ్రమను పెంచుతుంది**

కెఫీన్ తీసుకోవడం వల్ల మీ మనస్సు వెంటనే అప్రమత్తంగా ఉంటుంది. ఇది మీ శరీరాన్ని శక్తివంతంగా మరియు చురుకుగా చేస్తుంది. అందుకే కాఫీ నిజానికి మీ శారీరక శ్రమను పెంచుతుంది.

**గర్భిణీ స్త్రీలు కాఫీకి దూరంగా ఉండాలి**

మితమైన కెఫిన్ వినియోగం, అంటే 3-4 కప్పుల కాఫీ, గర్భిణీ స్త్రీకి మరియు ఆమె పుట్టబోయే బిడ్డకు సురక్షితంగా పరిగణించబడుతుందని డేటా సూచిస్తుంది. కెఫీన్ తీసుకోవడం మరియు గర్భం దాల్చడానికి తీసుకున్న సమయంపై చేసిన అధ్యయనాల ఫలితాలు, కెఫిన్ కలిగిన పానీయాలు తీసుకోవడం వల్ల స్త్రీ గర్భం దాల్చే అవకాశం తగ్గిపోతుందనడానికి నిశ్చయాత్మకమైన సాక్ష్యాలను అందించలేదు. U.S. రెండు ప్రధాన అధ్యయనాలు కెఫిన్ వినియోగం మరియు గర్భధారణ ఫలితం లేదా పుట్టుకతో వచ్చే లోపాలకు మధ్య ఎటువంటి సంబంధం లేదు. అదనంగా, ఇటీవలి అధ్యయనాలు కెఫిన్ తీసుకోవడం మరియు ఆకస్మిక గర్భస్రావం లేదా అసాధారణ పిండం అభివృద్ధి మధ్య ఎటువంటి సంబంధం కనుగొనలేదు.

**కాఫీ డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది**

కెఫీన్ ఒక తేలికపాటి మూత్రవిసర్జన, అంటే ఇది మూత్రపిండాలకు రక్త ప్రవాహాన్ని పెంచుతుంది మరియు ద్రవ నష్టాన్ని పెంచుతుంది, కాబట్టి రోజుకు 3 కప్పుల కాఫీ తాగడం వలన మీరు నిర్జలీకరణం చెందలేరు. మీ శరీరం యొక్క ద్రవ సమతుల్యతపై కెఫిన్ ప్రభావాన్ని భర్తీ చేయడానికి మీ కాఫీని తగినంత నీటితో తయారు చేస్తారు. కొన్ని అధ్యయనాలు కాఫీ మీరు సిఫార్సు చేసిన రోజువారీ నీటి తీసుకోవడం సరిపోతుందని సూచిస్తున్నాయి.

**కాఫీ మీ ఎదుగుదలను అడ్డుకుంటుంది**

ఈ అపోహ కొనసాగినప్పటికీ, కాఫీ మీ ఎదుగుదలను అడ్డుకోదని తెలుసుకోండి. కాఫీ వినియోగం మరియు పిల్లలలో ఎముక పెరుగుదల తగ్గడం మధ్య సంబంధాన్ని ఏ శాస్త్రీయ అధ్యయనమూ చూపలేదు. కాఫీ చిన్న పిల్లలను ఇతర మార్గాల్లో ప్రభావితం చేస్తుందా? అవును అది అవ్వొచ్చు. 12 ఏళ్లలోపు పిల్లలకు కెఫిన్ టాలరెన్స్ పెద్దల కంటే చాలా తక్కువగా ఉంటుంది మరియు ఏ మూలం నుండి అయినా రోజుకు 100mg మించకూడదు. ఎక్కువ కెఫీన్ పిల్లలను చిరాకు మరియు మానసిక కల్లోలం నుండి నిద్ర సమస్యల వరకు ప్రభావితం చేస్తుంది.

# వర్షాకాలంలో పుట్టగొడుగుల నుండి తయారుచేసిన ఆహారం తినవచ్చా ?



మష్రూమ్ కర్రీ, మష్రూమ్ బిర్యానీ, మష్రూమ్ చిల్లీ మరియు ఇతర మష్రూమ్ స్పెషల్ ఫుడ్స్ మీ నోటిలో నీళ్లు తెప్పిస్తాయి, కాదా? అయితే ఈ పుట్టగొడుగులను వర్షాకాలంలో తినడం సురక్షితమేనా? అనేది చాలా మంది ప్రశ్న. అలాగే, భూమి చల్లబడినప్పుడు, తోటలలో పుట్టగొడుగులు పెరగడం ప్రారంభిస్తాయి. పుట్టగొడుగులు తిన్న తర్వాత అనారోగ్యానికి గురవుతున్న వ్యక్తుల కేసు విన్నప్పుడు, వర్షాకాలంలో పుట్టగొడుగులు సురక్షితంగా ఉన్నాయా అనే ప్రశ్న తలెత్తుతుంది.

**వర్షాకాలంలో పుట్టగొడుగులను తినవచ్చా?**

సీజనల్ ఫుడ్ ఆరోగ్యానికి మంచిదని అందరికీ తెలిసిందే. పుట్టగొడుగులు వర్షాకాలంలో (సహజంగా) మీకు లభిస్తాయి. వర్షం పడి భూమి చల్లబడినప్పుడు, పుట్టగొడుగులు పెరగడం ప్రారంభిస్తాయి. రకరకాల పుట్టగొడుగులు పెరగడం ప్రారంభిస్తాయి. అన్ని రకాల పుట్టగొడుగులు తినదగినవి కావు, దీని గురించి తెలుసుకోవాలి. కొన్ని పుట్టగొడుగులు తినదగిన పుట్టగొడుగుల వలె కనిపిస్తాయి, కానీ అవి విషపూరితమైనవి. పుట్టగొడుగు నేలపైనే కాదు, కుంభ చెట్లలో, అడవిలో కూడా పెరుగుతుంది. పుట్టగొడుగులను ఎలా శుభ్రం చేయాలో కూడా మీరు తెలుసుకోవాలి, ఇది వ్యాధి బారిన పడే అవకాశం ఉంది, మీరు వీటి గురించి జాగ్రత్తగా ఉండాలి.

**పుట్టగొడుగులను సరిగ్గా ఉడికించాలి**

పుట్టగొడుగులను సరిగ్గా ఉడికించాలి. లేదంటే ఆరోగ్య సమస్యలు రావచ్చు. కాబట్టి పుట్టగొడుగులను వండేటప్పుడు, కుళ్ళిపోయే దశలో ఉన్న పుట్టగొడుగులను ఉపయోగించవద్దు, ఎందుకంటే వాటిలో బ్యాక్టీరియా ఉంటుంది. కాబట్టి అలాంటి పుట్టగొడుగులను తినకండి.

**పెరుగుతున్న పుట్టగొడుగులను తినవచ్చా?**

వర్షాకాలంలో పెరిగే పుట్టగొడుగులను తింటే పెద్దగా ఇబ్బంది ఉండదు. పెద్దగా చింతించకుండా తినవచ్చు. కానీ మీరు పుట్టగొడుగులను తీసుకువస్తే, త్వరగా చేయండి, అవి కుళ్ళిపోయే దశలో ఉన్నప్పుడు వాటిని ఆహారం కోసం ఉపయోగించవద్దు.

**పుట్టగొడుగులను తినడం వల్ల కలిగే ప్రయోజనాలు**

పుట్టగొడుగుల్లో విటమిన్ డీ ఉంటుంది. వర్షాకాలంలో సూర్యరశ్మి తక్కువగా ఉండటం వల్ల విటమిన్ డి లభించదు. కానీ మష్రూమ్ తినడం వల్ల అందులోని విటమిన్ డి శరీరానికి అందుతుంది.

**క్యాన్సర్ ప్రమాదాన్ని నివారిస్తుంది**

పుట్టగొడుగులలో ఎర్గోథియోనిన్ అనే అమినో యాసిడ్ ఉంటుంది, ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని నివారిస్తుంది. అధిక కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది పుట్టగొడుగులను తినడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గుతుంది. కాబట్టి పుట్టగొడుగులను తినడం వల్ల కొలెస్ట్రాల్ పెరగదు. పుట్టగొడుగులు కడుపు ఆరోగ్యానికి మేలు చేస్తాయి వర్షాకాలంలో పొట్ట ఆరోగ్యంపై ఎక్కువ శ్రద్ధ పెట్టాలి. పుట్టగొడు గులను తినడం వల్ల పొట్ట ఆరోగ్యం మెరుగు పడుతుంది. పుట్టగొడుగులలో కడుపు ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి ప్రీబయోటిక్స్ ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచుతుంది పుట్టగొడుగులను తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వర్షాకాలంలో చర్మానికి తగినంత సూర్యరశ్మి రానప్పుడు, రోగనిరోధక శక్తి తగ్గుతుంది. మాంసంలో ఉండే పోషకాలు పుట్టగొడుగుల్లో ఉంటాయి శాకాహారులు పుట్టగొడుగులను తింటే మాంసంలో ఉండే పోషకాలు అందుతాయి. కానీ చాలా మంది శాకాహారులు పుట్టగొడుగులను తినరు. పుట్టగొ డుగులను తిన్నవారికి మాంసంతో సమానమైన పోషకాలు అందుతాయి. వర్షాకాలంలో పిల్లలకు మష్రూమ్ సూప్ తయారు చేయండి, తద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుంది.


**వర్షాకాలంలో పుట్టగొడుగులను ఎందుకు తినకూడదు?**

వర్షాకాలంలో పుట్టగొడుగులను తినడం సురక్షితం కాదు. ఎందుకంటే వర్షాకాలంలో ఫిట్‌గా, ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం పాటించాలి. కానీ పుట్టగొడుగులు చాలా తడి నేలలో పెరుగుతాయి మరియు ఇందులో చాలా బ్యాక్టీరియా ఉంటుంది. వర్షాకాలంలో పుట్టగొడుగులను తినడం వల్ల మనిషి సులభంగా అనారోగ్యానికి గురవుతాడు. రుతుపవనాలలో పుట్టగొడుగులకు నో చెప్పడానికి ప్రధాన కారణం, అవి ఎక్కువ బీజాంశాలను ఉత్పత్తి చేస్తాయి మరియు వర్షాకాలంలో ఎక్కువ పునరుత్పత్తి చేయడానికి మరిన్ని పుట్టగొడుగులను సృష్టిస్తాయి. ఈ బీజాంశం చాలా మందికి అలెర్జీని కలిగిస్తుంది.

**వర్షాకాలంలో నివారించాల్సిన ఇతర ఆహారాలు**

వర్షాకాలంలో రోడ్డు పక్కన ఉన్న ఆహారం మరియు జ్యూస్‌లకు దూరంగా ఉండాలి. ఎందుకంటే వాటిని సిద్ధం చేయడానికి వారు కలుషిత నీటిని ఉపయోగించి ఉండవచ్చు. అందువల్ల మనం సులభంగా ఇన్ఫెక్షన్లకు (వైరస్లు) గురవుతాము. వర్షం కురుస్తున్నప్పుడు, చాలా మంది నూనెలో వేయించిన ఆహారాన్ని తినడానికి ఇష్టపడతారు, అయితే ఇది శరీరంలోని జీర్ణశక్తిని తగ్గిస్తుంది. కాబట్టి వర్షాకాలంలో ఇంట్లో వండిన భోజనం తప్పకుండా తినాలి. ఎందుకంటే ఇది సంపూర్ణ స్వచ్ఛతతో తయారు చేయబడిందని మీకు తెలుసు. దీని వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావు. వర్షాకాలంలో పండ్లు మరియు కూరగాయలను తినడానికి ముందు వాటిని బాగా కడగాలి.

# జుట్టు రాలిపోయి, పల్చబడిపోయినా ఒత్తుగా పెంచడానికి ఏ నూనె వాడాలి?



జుట్టు రాలడం అనేది స్త్రీ పురుషులిద్దరికీ చాలా సాధారణ సమస్య. భావోద్వేగంతో వ్యవహరించడం చాలా కష్టం. సరైన ఆహారం నుండి ఒత్తిడి వరకు జుట్టు రాలడానికి అనేక కారణాలు ఉన్నాయి. అయినప్పటికీ, దాని మూలంలో, జుట్టు రాలడం జరుగుతుంది ఎందుకంటే తలకు అవసరమైన పోషకాలు మరియు ఉద్దీపనలు లేవు. జుట్టు తిరిగి పెరగడానికి ముఖ్యమైన నూనెలను ఉపయోగించడం ఉత్తమం. ముఖ్యమైన నూనెలు అత్యంత శక్తివంతమైనవి మరియు స్కాల్ప్ మరియు హెయిర్ ఫోలికల్స్‌ను ప్రేరేపించడం ద్వారా జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో సహాయపడతాయి.

ఎసెన్షియల్ ఆయిల్స్ వాటి స్వచ్ఛమైన సువాసన కారణంగా వివిధ రకాల ప్రశాంతత ప్రభావాలను కలిగి ఉంటాయి. మీరు స్వీయ-సంరక్షణను అభ్యసించినప్పుడు మీరు మీ మనస్సుకు మరింత విశ్రాంతిని పొందుతారు. జుట్టు పెరుగుదలకు అత్యంత ప్రభావవంతమైన ముఖ్యమైన నూనెలు ఈ వ్యాసంలో ఇవ్వబడ్డాయి. ముఖ్యమైన నూనెలను కొబ్బరి నూనె మరియు ఆముదం వంటి క్యారియర్ ఆయిల్‌తో కరిగించిన తర్వాత ఎల్లప్పుడూ ఉపయోగించాలని గుర్తుంచు కోవాలి.

**రోజ్మేరీ నూనె :** రోజ్మేరీ ఎసెన్షియల్ ఆయిల్ రక్త నాళాలను విస్తరించడం మరియు కణాల విస్తరణను ప్రోత్సహించడం ద్వారా జుట్టు పెరుగుదలను పెంచుతుంది. ఇది స్కాల్ప్‌కు ఆక్సిజన్‌ని అందించి పోషకాల పంపిణీని సులభతరం చేస్తుంది. వెంట్రుకలను మందంగా మార్చడానికి ఇది విస్తృతంగా ప్రసిద్ధి చెందింది. ఇది జుట్టు తిరిగి పెరగడానికి సహాయపడుతుంది. కొబ్బరి నూనెతో 5-6 చుక్కల రోజ్మేరీ ఎసెన్షియల్ ఆయిల్ మిక్స్ చేసి మీ తలకు అప్లై చేయండి. 10-15 నిమిషాలు అలాగే ఉంచి, ఆపై మీ జుట్టును సహజమైన షాంపూతో కడగాలి.

**లెమన్‌గ్రాస్ ఆయిల్ :** లెమన్‌గ్రాస్ ఎసెన్షియల్ ఆయిల్ చుండ్రుతో పోరాడటానికి గ్రేట్‌గా సహాయపడుతుంది. జుట్టు రాలడానికి చుండ్రు ఒక ప్రముఖ కారణం. నిమ్మకాయ వాసన చాలా ఆహ్లాదకరంగా ఉండటమే కాకుండా పొడి స్కాల్ప్‌ను తొలగించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. మీ రెగ్యులర్ షాంపూ లేదా కండీషనర్ (ప్రాధాన్యంగా సహజ లేదా సేంద్రీయ ఉత్పత్తులు)తో 3-4 చుక్కల లెమన్‌గ్రాస్ ఎసెన్షియల్ ఆయిల్ కలపండి మరియు క్రమం తప్పకుండా ఉపయోగించండి.

**బెర్గామోట్ నూనె :** బెర్గామోట్ ఎసెన్షియల్ ఆయిల్ యాంటీ మైక్రోబయల్ మరియు హెల్తీ స్కాల్ప్‌ను ప్రోత్సహిస్తుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు స్కాల్ప్‌ను చల్లబరుస్తాయి, దిమ్మలు లేదా అధిక చెమట వంటి బాధాకరమైన మంట ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వాపు కూడా జుట్టు రాలడానికి దోహదం చేస్తుంది మరియు దానితో పోరాడటానికి బేరిపండు గొప్పది. కొబ్బరి నూనెతో 3-4 చుక్కల బేరిపండు కలపండి మరియు మీ తలకు అప్లై చేయండి. మీ జుట్టును వెంటనే కడగాలి.

**సెడార్వుడ్ నూనె:** దేవదారు నూనె భవిష్యత్తులో జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. ఈ ముఖ్యమైన నూనె నెత్తిమీద నూనెను ఉత్పత్తి చేసే గ్రంధులను సమతుల్యం చేస్తుంది మరియు జుట్టుకు అనుకూలమైన బ్యాక్టీరియా వారి పనిని చేయడానికి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తుంది. ఇందులో యాం టీ ఫంగల్ గుణాలు కూడా ఉన్నాయి. ఇది చుండ్రు మరియు పొడి మరియు ఫ్లాకీ స్కాల్ప్‌ను నివారించడంలో సహాయపడుతుంది. ఈ నూనె మీ స్కాల్ప్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మీ జుట్టు తిరిగి సురక్షితమైన మరియు పెంపొందించే వాతావరణంలో పెరుగుతుందని నిర్ధారిస్తుంది. 3 చుక్కల దేవదారు ఎసెన్షియల్ ఆయిల్‌ని కొబ్బరి లేదా ఆముదంతో కలిపి తలకు పట్టించాలి.

**లావెండర్ ముఖ్యమైన నూనె :** లావెండర్ ఆయిల్ జుట్టు పెరుగుదలను వేగవంతం చేస్తుంది. లావెండర్ ఆయిల్ కణాల పెరుగుదలను ప్రేరేపించే యాంటీ-స్ట్రెస్ గుణాలను కలిగి ఉందని చెబుతారు. ఇది శిరోజాల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే యాంటీ మైక్రోబియల్ మరియు యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంది. కొబ్బరి నూనెతో అనేక చుక్కల లావెండర్ ఆయిల్ మిక్స్ చేసి మీ తలకు నేరుగా అప్లై చేయండి. మామూలుగా షాంపూ చేయడానికి ముందు కనీసం 10 నిమిషాలు అలాగే ఉంచండి. మీరు దీన్ని వారానికి చాలా సార్లు చేయవచ్చు.

**పిప్పరమింట్ ముఖ్యమైన నూనె:** పిప్పరమింట్ ఆయిల్ వర్తించే ప్రదేశంలో ప్రసరణను పెంచేటప్పుడు జలుబు, జలదరింపు సంభవించవచ్చు. ఇది అనాజెన్ (లేదా పెరుగుతున్న) దశలో జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. ఈ నూనెను ఉపయోగించడం వల్ల మొత్తం జుట్టు పెరుగుదల పెరుగుతుందని ఒక అధ్యయనం కనుగొంది.మీకు ఇష్టమైన క్యారియర్ ఆయిల్‌తో 2 చుక్కల పిప్పరమెంటు ఎసెన్షియల్ ఆయిల్ కలపండి. దీన్ని మీ తలకు మసాజ్ చేసి, షాంపూ మరియు కండీషనర్‌తో బాగా కడిగే ముందు 5 నిమిషాలు అలాగే ఉంచండి.

ఎసెన్షియల్ ఆయిల్స్ స్కాల్ప్ గ్రోత్‌ని ప్రోత్సహిస్తుంది. కానీ మీరు వాటిని సురక్షితంగా ఉపయోగించారని నిర్ధారించుకోండి. ఎసెన్షియల్ ఆయిల్‌ను క్యారియర్ ఆయిల్‌తో సరిగ్గా కరిగించండి మరియు ఏదైనా ప్రతిచర్య కోసం తనిఖీ చేయడానికి ఎల్లప్పుడూ ముందుగా ఒక ప్రాంతంలో ఉపయోగించండి. మీకు అందమైన జుట్టు మరియు సానుకూల శక్తిని అందించడానికి సరైన మార్గంలో ఉపయోగించండి.

# సినిమాలకు ప్రేక్షకులు తగ్గి పోయారు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రముఖ సంగీత దర్శకుడు అర్. పి. పట్నాయక్ తో కోవిడ్ తరువాత ప్రపంచ సినిమా ప్రస్తుత స్థితి అంశం పై ప్రసంగం మరియు ముఖా ముఖి కార్యక్రమం విశాఖ పౌర గ్రంధాలయం హాలులో వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగింది. తొలుత కార్యదర్శి నరవ ప్రకాశరావు స్వాగతం పలికారు. ఆచార్య ఎన్.ఎ.డి.పాల్ అధ్యక్షత వహించారు. అర్. పి.పట్నాయక్ మాట్లాడుతూ కోవిడ్ ఇటు సినిమా చూసేవారికి అటు సినిమా తీసే వారికి అనేక కొత్త పాఠాలు నేర్పిందని అన్నారు. ప్రస్తుతం ఇళ్ళలోనే కూర్చొని తమకు ఇష్టమైన సినిమాను చూసుకొనే అవకాశం ఉందని, అలాగే చూసే చిత్రాన్ని ఎన్నుకొనే అవకాశం కలిగిందని, ముఖ్యంగా సినిమా హాలుకు వెళ్ళే సంఖ్య తగ్గింది అని అన్నారు. అదే విధంగా ప్రపంచ సినిమాను చూసే అవకాశం కలిగిందని, ఆ విధంగా మన సినిమాలు ఇతర భాషా చిత్రాలతో పోల్చుకునే అవకాశం కల్గిందని, సినిమాను ఎన్నుకొని చూసుకొనే అవకాశం ఉందని అన్నారు. ప్రేక్షకులు సినిమాలు చూసే విధానం కూడా మారిందని అభిప్రాయపడ్డారు. చివరగా గతంలో వారు తీసిన సినిమాలే చూడడం మాని, మనకు ఏది నచ్చుతుంది అని అవగాహనతో సినిమాలు చూడటం అలవాటు అయింది అన్నారు. ఈ సందర్భంగా పలు ప్రశ్నలకు జవాబులు చెప్పారు. ప్రధాన అతిథి ఆచార్య బాలమోహన్ దాస్ పట్నాయక్‌ను సత్కరించారు

ఫిల్మ్ సొసైటీ సభ్యులు పి.ఎస్ మూర్తి పెన్సిల్‌తో గీసిన స్కెచ్‌ను బహూకరించారు. నరవ ప్రకాశరావు మాట్లాడుతూ పట్నాయక్ చేతిలో రూపొందిన పలు చిత్రాలతో త్వరలో ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో కాశీ విశ్వేశ్వర రావు, బి.చిన్నా రావు, డాక్టర్ బాబ్జీ, కుమారి అనురాధ, శివన్నారయణ, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ శివయ్య నాయుడి విగ్రహావిష్కరణ





**రావికమతం, (విశాఖ సమాచారమ్):** ప్రజల గుండెల్లో సుస్థిరమైనటువంటి స్థానాన్ని సంపాదించుకున్న నేత శివయ్య నాయుడుకు ప్రతిరూపమే ఈ విగ్రహం అని నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి బత్తుల తాతయ్య బాబు అన్నారు. రావికమతం మండలం గుమ్మాలపాడు గ్రామంలో మాజీ సర్పంచ్ శివయ్య నాయుడు ఇటీవల మృతి చెందిన సంగతి తెలిసిందే. ఆయన విగ్రహాన్ని గ్రామస్తులు ఏర్పాటు చేశారు. ఆ విగ్రహ ప్రారంభోత్సవానికి మాజీ మంత్రివర్యులు, విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రావలసి ఉండగా అనివార్య కారణాల వల్ల రాలేకపోయారు. కార్యక్రమానికి చోడవరం మాజీ శాసనసభ్యులు కేఎస్ఎన్ఎస్ రాజు, నియోజకవర్గ ఇన్చార్జి బత్తుల తాతయ్య బాబు ముఖ్య అతిథులుగా హాజరై విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరిరువురు మాట్లాడుతూ శివయ్య నాయుడు ఈ ప్రాంతంలో పార్టీలకు అతీతంగా అనేకమైనటువంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. ప్రతి చిన్న కార్యక్రమానికి హాజరై తానున్నానంటూ ఒక చేయి వేసి ముందుకు తీసుకెళ్లినటువంటి నేత అని, అతని అకాల మరణం పార్టీకి, గ్రామస్తులకు తీరని లోటని అన్నారు. ఆయన కార్యక్రమాలను గుర్తిస్తూ గ్రామస్తులందరూ ఏకస్తులై తీసుకున్న ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఎంతో ఆనందాన్నిస్తోందని, ప్రజల గుండెల్లో సుస్థిరమైనటువంటి స్థానాన్ని సంపాదించుకున్న ప్రతి నేతకు కూడా ఈ ఆదరణ ఎప్పుడూ ఉంటుందని, వారు ఆదరించి, గుడులు కట్టి, విగ్రహాలు ఏర్పాటు చేస్తే అంతకు మించిన అదృష్టం ఆ నాయకుడికి ఉండదని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు నేతలు ప్రార్థించారు. స్థానికంగా ఉండేటటువంటి వారి బంధువులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వీరందరూ ఏకస్తులై ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరికి చేదోడువాదోడుగా ఉండేవాడని, ఎవరికి ఏ కష్టం వచ్చినా, మంచి వచ్చినా అందుబాటులో ఉండేవాడని పలువురు నాయకులు ప్రశంసించారు. ఆయన గురించి మాట్లాడేటప్పుడు కొందరు స్థానిక నేతలు, బంధువులు, స్నేహితులు కంటతడి పెట్టి భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా రావికమతం తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు రాజానకొండ నాయుడు వ్యవహరించగా మాడుగుల మండలం నుంచి పైలప్రసాద్, బుచ్చయ్యపేట మండలం తెదేపా అధ్యక్షుడు అప్పలనాయుడు, కాలింగి తాతలు, రౌతు సత్తిబాబు, దేవుడు, రావికమతం సర్పంచ్ మంగ మోది నాయుడు, యూత్ అధ్యక్షులు ఉప్పులూరు నాగేశ్వరరావు, రావికమతం ఎంపీటీసీలు గొంప నాగేశ్వరరావు, సూర్య నారాయణ, మేడివాడ మాజీ కోపరేటివ్ ప్రెసిడెంట్ శేషు, సర్పంచ్ శివ, పులగాయల సత్యనారాయణ, దండిపాటి నాగరాజు, స్థానిక గుమ్మలపాడు సర్పంచ్ సన్యాసినాయుడు, కోమార ప్రసాదు, సర్పంచ్ శంకర్రావు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శివయ్య నాయుడు పార్టీకి ఎంతో సేవ చేశారని, ఆయన సేవలు మరువలేనివని, ఆయన కుటుంబానికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, అదేవిధంగా మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు కూడా అండగా ఉంటారని చెప్పమన్నారని, అనివార్య కారణాల వలన రాలేకపోయారని చోడవరం మాజీ ఎమ్మెల్యే రాజు తెలిపారు. గంటా శ్రీనివాసరావు వస్తారని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆయన రాకపోవడంతో కొంత నిరాశ చెందారు.

# విజయగణపతికి పంచామృతాభిషేకాలు



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో సోమవారం ఉదయం విజయగణపతికి ప్రత్యేక పూజలు చేసారు. దేవాలయం అర్చకులు చాణక్య, శ్రీహర్షల ఆధ్వర్యంలో హస్తా నక్షత్రాన్ని పురస్కరించుకుని విజయగణపతికి స్నపనము, పంచామృతాభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు చేసారు. ఈ ఉత్సవంలో ఎన్‌సిఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజ పల్లి దంపతులు, శ్రీనివాసరాజు, ఎన్ వి రమణ తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు – మన ఎమ్మెల్యే

## సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కృష్ణదాస్



**నరసన్నపేట, (విశాఖ సమాచారమ్):** ఇప్పటికే గడపగడపకు మన ప్రభుత్వం, జగనన్న సురక్ష కార్యక్రమాలతో అనుక్షణం ప్రజల్లోనే బిజీగా ఉంటున్న మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ క్షేత్రస్థాయిలో ప్రజల్లో నూరు శాతం సంతృప్తే లక్ష్యంగా 'మన ఊరు మన ఎమ్మెల్యే' అంటూ సరికొత్త కార్యక్రమాన్ని ప్రారంభిచారు. వ్యక్తిగత, సామూహిక సమస్యల పరిష్కారానికి ఆయా మండలాల ముఖ్య నాయకులతో సమన్వయం చేసుకుంటూ ప్రతిరోజూ ఒక్కో గ్రామానికి చెందిన పెద్దలతో సమావేశం అవుతున్నారు. వారి సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం అయ్యేలా చేస్తున్నారు. అధికారులతో ఫోన్లో మాట్లాడుతున్నారు. ఎంత సమయమైనా సరే వెచ్చించి పెద్దలు లేవనెత్తిన సమస్యల పట్ల సీరియస్‌గా స్పందిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం రెండేసి గ్రామాల పెద్దలు, ప్రజాప్రతినిధులతో జరుగుతున్న ఈ సమావేశాలు ఎంతో సత్ఫలితాలిస్తున్నాయన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా నరసన్నపేట మండలం మాకివలస, మడపాం గ్రామ పెద్దలతో తొలిరోజు సమావేశం జరిగింది.

గ్రామంలోని ఇప్పటికే చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు మిగిలి ఉన్న ప్రధాన సమస్యల పట్ల, ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, అందుతున్న సంకేమ ఫలాలు, భవిష్యత్తులో చేయాల్సిన కార్యక్రమాలపై సమీక్షించారు.

ప్రభుత్వ విధాన నిర్ణయాలు, అమలు చేస్తున్న పథకాలు, ప్రజల్లో పాలన పట్ల సంతృప్తి, అసంతృప్తి విధానాలపై స్థానిక కేడర్ తో సమీక్షించి భవిష్యత్తు ప్రణాళికపై చర్చించారు. కృష్ణదాస్ చేపట్టిన ఈ కార్యక్రమంతో నేరుగా ఎమ్మెల్యేతో కలిసి తమ ఊరి మంచి చెట్లను చెప్పుకునే అవకాశం దక్కిందని, అన్ని వర్గాల వారిని ఆహ్వానించడంతో కొన్ని మనస్పర్ధలు కూడా తొలగిపోయాయని ఆయా గ్రామస్తులు పేర్కొంటున్నారు. గడిచిన ఎన్నికల్లో జిల్లాలోనే అత్యధిక మెజారిటీ (దాదాపు 20,000 ఓట్లు) సాధించిన కృష్ణదాస్ మరోసారి ఆ మార్కును దాటాలని, అందుకు తగ్గట్టే క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారు. 2024 ఎన్నికలే లక్ష్యంగా ప్రారంభించిన ఈ మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమం రాష్ట్రంలో మొదటిది కావడం విశేషం.

# కాలుష్య నియంత్రణ మన సామాజిక బాధ్యత



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విధులలో భాగంగా మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ కాలుష్య నియంత్రణలో భాగంగా ప్రతి సోమవారం తమ సొంత వాహనాలను వదిలి, ప్రజారవాణా వ్యవస్థను ఉపయోగిస్తూ పలువురు ఉద్యోగులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. సోమవారం మేయర్ ఆరిలోవలోని తమ క్యాంపు కార్యాలయం నుండి బస్సులో ప్రయాణించగా, జివిఎంసి కమిషనర్ సైకిల్ పై కార్యాలయంనకు చేరి డైల్ యువర్ మేయర్, స్పందన, జగనన్నకు చెబుదాంతో పాటు వారి వారి విధులలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఇరువురూ మాట్లాడుతూ కాలుష్య నియంత్రణ మన సామాజిక బాధ్యతని నగరంలో వాయు, శబ్ద కాలుష్యం పెరిగిపోయిందని వాటి నియంత్రణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, నగరంలో ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల యజమాన్యాలు వారంలో ఒక్క రోజు ప్రజారవాణాను వారి సిబ్బంది ఉపయోగిం చేలా చూడాలన్నారు. కాలుష్య నియంత్రణలో భాగంగా సాధ్యమైనంత వరకు విద్యుత్ వాహనాలను ఉపయోగిం చాలన్నారు. కాలుష్య నియంత్రణ కు జివిఎంసి విశేష కృషి చేస్తోందని, మొక్కలు సంరక్షణ మొదలైనవి చేపట్టడం జరుగుతుందన్నారు.

# కోలా గురువులుకు అభినందనల వెల్లువ



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడిగాను, జిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్‌గానూ నూతనంగా నియమితుడైన కోలా గురువులుని పార్టీ నాయకులు, అభిమానులు అభినందనలతో ముంచెత్తారు. అభినందనలు తెలిపిన వారిలో మాజీ శాసనసభ్యులు చింతలపూడి వెంకటరామయ్య, జోనల్ ఇంచార్జ్ అల్లంపల్లి రాజబాబు, జిల్లా నాయకులు దామ సుబ్బారావు, కాశీ విశ్వనాథ్, కార్పొరేటర్లు ఇల్లూరి భాస్కరరావు, జైన్, రాష్ట్ర అదనపు కార్యదర్శి మొల్లి అప్పారావు, నడింపల్లి కృష్ణంరాజు,అనుబంధ విభాగాల అధ్యక్షులు కృపా జ్యోతి, బోని శివరామకృష్ణ, బొండా ఉమామహేశ్వరరావు, పెద్ద అప్పన్న, కె.వి బాబా, జిల్లా నాయకులు రోజరాణి, పీల వెంకటలక్ష్మి, శ్రీదేవి వర్మ, కారి శ్రీలక్ష్మి, పాల శ్రీహరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 74వ వార్డులో జగనన్న సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** అర్హులైన ప్రతి లబ్ధిదారునికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా అందించడమే జగనన్న సురక్ష పథకం యొక్క లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. జీవీఎంసీ 74వ వార్డు పరిధి టి.ఎన్.ఆర్ కళ్యాణ మండపంలో వార్డుకి సంబంధించి జగనన్న సురక్ష కార్యక్రమం 74వ వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు నాగిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులు ఎవరూ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదన్న ఏకైక లక్ష్యంతో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందజేయాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. కార్పొరేటర్ వంశిరెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనకు ఆయన అందిస్తున్న సంక్షేమ పథకాలే ఒక నిదర్శనమన్నారు. రేపు జరగబోయే ఎన్నికలలో ప్రజలంతా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఓటు వేసి మళ్లీ రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ -6 కమిషనర్ పి. సింహాచలం, జీవీఎంసీ అధికారులు ఆర్.ఓ.వరప్రసాద్, ఈఈ ప్రసాద్, డీ.ఈ.ఎం.ఆర్ జి.అప్పారావు, స్పెషల్ అధికారి ఎస్. వెంకటరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ టీ.నరసింగరావు, ఇతర సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహసారధులు, వార్డు సచివాలయ కన్వీనర్లు, వార్డు అధ్యక్షులు ఎన్.వై. నాయుడు, రాష్ట్ర మహిళా కార్యదర్శి రోజారాణి, గొందేశి సత్యారావు, బొడ్డు గోవిందా, దల్లి పైడికొండ, గోరుసు రామలక్ష్మి, ఓమ్మి ఈశ్వరి, త్రినాథ్, ఇతర ముఖ్యనాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి దృష్టికి మన్యం సమస్యలు

## బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమామహేశ్వరరావు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దృష్టికి మన్యం సమస్యలు తీసుకెళ్లినట్లు బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమామహేశ్వరరావు మీడియాకు తెలిపారు. ఈ నెల 21న ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో గిరిజన మోర్చా జాతీయ నాయకులతో కలిసి అయన రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మన్యంలో నెలకొన్న పలు సమస్యలతో పాటు, జిఓ నెంబర్ 3 పునరుద్ధరణ, పిసా చట్టం పటిష్టంగా అమలు చెయ్యాలని కోరామన్నారు. అలాగే పోలవరం ముంపు మండలాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. అలాగే బోయ, బెంతు, ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజన ప్రజలు తీవ్రంగా నష్టపోతారని ఆమెకు వివరించామన్నారు. గిరిజన ప్రాంత అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను సైతం రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళించటంతో గిరిజన ప్రాంతంలో మౌలిక సదుపాయల కల్పనలో జాప్యం కలుగుతుందని, అలాగే పంచాయతీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 14,15వ ఆర్థిక సంఘం నిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళించటం మూలాన గిరిజన గ్రామాల్లో సమస్యలు రాజ్య మేలుతున్నాయని ఆమెకు రాష్ట్ర ప్రభుత్వం పై పిర్యాదు చేశామన్నారు. గిరిజన ప్రాంతంలో పర్యటన చెయ్యాలని ఆమెను కోరామన్నారు. ఈ సమస్యలు విన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సానుకూలంగా స్పందించారాని అన్నారు. పివీటీజి గ్రామాల్లో సమస్యలు తెలుసుకునేందుకు ఇప్పటికే పలు దఫాలుగా కేంద్ర అధికార బృందాలను అల్లూరి జిల్లా లోని పలు పివీటీజి గిరిజన గ్రామాలకు పంపించామని ఆమె తెలిపారన్నారు. వీలైనంత మేరకు గిరిజన ప్రాంతంలో పర్యటన కొరకు ప్రయత్నం చేస్తానని ఆమె హామీ ఇచ్చారాని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు వి.వి.వి. సత్యనారాయణ రెడ్డి, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి వంతల రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ కోసం కాంగ్రెస్ శాంతి ర్యాలీ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసీ మహిళలపై జరుగుతున్న మరణకాండ, దమనకాండ, ఆదివాసీ మహిళలను సభ్య సమాజం సిగ్గుపడే విధంగా నగ్నంగా ఊరేగించడం, సామూహిక అత్యాచారం చేయడం చాలా దుర్మార్గమని పేర్కొంటూ, దీనిని వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో 'బిజెపి పార్టీ గూండాల నుండి మణిపూర్ రాష్ట్రాన్ని కాపాడుకుందాం' అనే నినాదంతో విశాఖపట్నం రామకృష్ణ బీచ్ నందు మణిపూర్ రాష్ట్రంలో శాంతి సామరస్యముతో ఆదివాసీలు అందరు కూడా చల్లగా ఉండాలని ఆకాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ వారంతా క్రొవ్వొత్తుల ప్రదర్శన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో శాంతకుమారి మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో జరిగిన సంఘటనకు బాధ్యత వహిస్తూ దేశ ప్రధానమంత్రి మరియు మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నామన్నారు. యావత్ భారతదేశంలోని మహిళలే కాక ప్రతి ఒక్కరు కూడా ఈ విషయాన్ని ఖండించాలి అన్నారు. బిజెపి పార్టీ చేసే మత కల్లోలాలు, గూండాయిజం నశించాలని, బిజెపి పార్టీ చేస్తున్న అరాచకాలను ప్రతి ఒక్కరికి అర్థమయ్యేలా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలకు చేరవేయాలని శాంతకుమారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి. రాకేష్ రెడ్డి, సిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో లాంగ్ వాక్ పోటీలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ అంతర్జాతీయ స్నేహ మాసోత్సవ వేడుకలు ఈనెల 23 నుంచి వచ్చే నెల ఆరో తారీకు వరకు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు క్లబ్ పాలకవర్గ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక రింగ్రోడ్ లో పురుషులకు స్త్రీలకు పిల్లలకు లాంగ్ వాక్ పోటీలు నిర్వహించారు. ఫ్రెండ్షిప్ డే రోజున భారీ కార్యక్రమాలు, గెలుపొందిన విజేతలకు బహుమతి మహోత్సవం ఘనంగా జరుగుతాయని క్లబ్ అధ్యక్షులు బి ఎస్ఎమ్ కే జోగి నాయుడు తెలియజేశారు. ఈ వాకింగ్ పోటీలు క్లబ్ గౌరవ అధ్యక్షులు పెంటకోట నర్సింగరావు జెడా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు ఉపాధ్యక్షులు భీమరశెట్టి శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి బుద్ధ శివ,క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరి గాజువాక పర్యటన విజయవంతం చేయండి



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** గాజువాక చినగంట్యాడ పద్మశ్రీ ఫంక్షన్ హాల్ లో ఈనెల 29వ తేదీ శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు బిజెపి గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ శక్తి కేంద్ర ప్రముఖులు , పోలింగ్ బూత్ అధ్యక్షులు సమావేశం నిర్వహించనున్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురంధరేశ్వరి హాజరుకానున్నారు.

సమావేశ మందిరాన్ని సోమవారం నియోజకవర్గ కన్వీనర్ కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ రాజు జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి , జిల్లా ఇంచార్జ్ పుట్ట గంగయ్య తదితరులు ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా విశాఖ విచ్చేయుచున్న సందర్భంగా ఘనంగా స్వాగత ఏర్పాట్లు చేశామని అన్నారు . గాజువాక లంక గ్రౌండ్ వద్ద 28వ తేదీ శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలకు వంద కార్లు,ఐదు వందల బైకులతో ర్యాలీ ప్రారంభమై ఎన్.ఏడి కంచరపాలెం అక్కయ్యపాలెం మీదుగా జిల్లా పార్టీ కార్యాలయంకు చేరుతుందని అన్నారు. 29వ తేదీ శనివారం ఉదయం తొమ్మిది గంటలకు మొదటిసారిగా గాజువాకలో బూత్ స్థాయి అధ్యక్షులతో సమావేశం కానున్నారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దానేష్, వర్మ,పాలిమేర శ్రీను, మండలాధ్యక్షుడు గుంటూరు శంకర్రావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో ఇంటర్న్‌షిప్ చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ అందచేసిన గణబాబు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు టాస్ స్వచ్ఛంద సంస్థ ద్వారా 40 గంటలు శిక్షణ పొందిన పంజాబ్ యూనివర్సిటీ విద్యార్థులకు కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఇంటర్న్ షిప్ చేయించి సర్టిఫికెట్స్ అందజేయడం జరిగినది. గణబాబు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ సామాజిక బాధ్యతతో వుండాలని, సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగ్య స్వాములు కావాలని సూచించారు. ఈ సందర్భంగా టాస్ వ్యవస్థాపకుడు హరి నారాయణ రావు ని , టాస్ సంస్థ సభ్యులని ,వారి సంస్థ తరఫున చేస్తున్న సర్వీస్ లకు గాను మరియు విద్యార్థులుకు సమాజం పట్ల అవగాహన కల్పించినందుకు గాను అభినందించారు.

# బి.ఎల్.ఓ సస్పెన్షన్

**పార్వతీపురం:** ఓటరు నమోదు కార్యక్రమంలో విధులలో అలక్ష్యం వహించిన బూత్ స్థాయి అధికారి (బి.ఎల్.ఓ)ని సస్పెన్షన్ చేస్తూ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పాలకొండ నియోజక వర్గం పాలకొండ పట్టణం బాసూరువారివీధి సచివాలయంలో వార్డు పారిశుధ్య, పర్యావరణ కార్యదర్శి గా పనిచేస్తున్న హేమంత్ కుమార్ ను 168 పోలింగ్ కేంద్రం బి.ఎల్.ఓగా నియమించారు. 2024 సంవత్సరానికి జరుగుతున్న ప్రత్యేక ఓటరు పునశ్చరణ కార్యక్రమం (స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024)లో అనేక సార్లు ఆదేశించినప్పటికి విధులకు హాజరు కాకపోవడం, కనీసం ఫోను చేసినప్పటికీ స్పందించక అలక్ష్యం వహిస్తూ అత్యంత ప్రాధాన్యత కలిగిన ఓటరు నమోదు కార్యక్రమానికి విఘాతం కలిగిస్తున్నట్లు ఆధారాల అనుగుణంగా సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సస్పెన్షన్ కాలంలో అనుమతి లేకుండా ప్రధాన కేంద్రాన్ని విడిచి వెళ్లరాదని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950 అనుసరించి సస్పెన్షన్ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ తెలిపారు. ఎన్నికల విధులు ఎంతో ప్రాధాన్యత కలిగినదని, విధులను పక్కాగా చేపట్టాలని ఆయన అన్నారు. విధుల పట్ల అలక్ష్యం, నిర్లక్ష్యం చేస్తే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

# జగనన్నకు చెబుదాం అర్జీలకు సంతృప్తికర పరిష్కారం

**పార్వతీపురం:** జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో తమ సమస్యలను తెలియజేసే అర్జీదారులకు సంతృప్తిక పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయంలో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో సంయుక్త కలెక్టరు ఆర్.గోవిందరావు, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావుతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజలు యిచ్చిన అర్జీల పరిష్కారం నిమిత్తం సంబంధిత జిల్లా అధికారులతో నేరుగాను, మండల అధికారులతో వీడియో ద్వారా మాట్లాడి సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీచేసారు. సామాజిక, వ్యక్తిగత సమస్యలపై అర్జీలు అందజేసిన ప్రజలతో అధికారులు నేరుగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని, పరిష్కారం అర్జీదారు సంతృప్తిచెందే విధంగా ఉండాలని, సమస్యల పరిష్కారంలో నాణ్యత ఉండాలని తెలిపారు.

ప్రజలు సామాజిక, వ్యక్తిగత సమస్యలపై 106 అర్జీలు అందజేసారు.

పాలకొండ మండలం అట్టలి గ్రామానికి చెందిన చిల్లిరామారావు తనకు ముగ్గురు పిల్లలని మూడవ కుమార్తె సెలిబ్రల్ పాలసీ వ్యాధితో బాధపడతున్నదని, ప్రస్తుతం మూడు వేలు పెన్షను వస్తున్నదని, ఈ వ్యాధితో భాధపడుతున్న వారు అయిదువేల పెన్షనుకు అర్హులని, తన కుమార్తెకు అయిదువేలరూపాయలు పించను పెంపుదల చేయాలని కోరారు.

గుమ్మలక్ష్మీపురం మండలం శ్రీరంగపాడు గ్రామం లో ఉన్న ప్రాథమిక పాఠశాల యొక్క యుడిఐఎస్ఇ కోడ్ పని చేయకపోవడం వలన గత రెండు సంవత్సరముల నుండి ఇబ్బంది పడుతున్నామని, తిరిగి మా గ్రామ జి.పి.ఎస్. (టి.డబ్ల్యు) యుడిఐఎస్ఇ కోడ్ ను పునరుద్ధరించుటకు చర్యలు తీసుకోవాల్సిందిగా కె.సోమేశ్వరరావు, ఇతరులు దరఖాస్తు అందజేశారు.

పాచిపెంట మండలం పాచిపెంట గ్రామానికి చెందిన బోను శ్రీనివాసరావు తన ముగ్గురు పిల్లల యొక్క చదువుల కోసం కుల ధ్రువీకరణ పత్రం మంజూరు చేయాలని కోరారు.

మక్కువ మండలం కావిరిపల్లి గ్రామానికి చెందిన ఎ.చినబోడయ్య సర్వే నంబర్ 319-4 లో 98 సెంట్లు భూమిని తన నలుగురు అన్నదమ్ములకు సమానముగా హక్కులు కల్పించి, పాసుపుస్తకాలు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.

సాలూరు మండలం సాలూరు గ్రామానికి చెందిన సాలాపు కృష్ణవేణి ప్రభుత్వం నుండి వచ్చే పథకాలకు అర్హులైనప్పటికీ తనకు రైతు భరోసా రావడంలేదని, రైతు భరోసా మంజూరు చేయాలని కోరారు.

సీతానగరం మండలం నిడగల్లు గ్రామానికి చెందిన తుమరాడ లక్ష్మణరావు గ్రామంలో రెవెన్యూ, అటవీ శాఖ అధికారుల అనుమతులు లేకుండా అనధికారికంగా కలప మిషన్లతో కలపను కోసి వ్యాపారం చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని అర్జీ అందజేశారు.

వీరఘట్టం మండలం వీరఘట్టం గ్రామానికి చెందిన ఎస్.కృష్ణవేణి తన భర్త మరణించి నాలుగు సంవత్సరాలు అవుతుందని, రేషన్ కార్డులో భర్త పేరును తొలగించి వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.

పార్వతీపురం మండలం వై.కె.యం. కాలనీకి చెందిన కె.పార్వతి ప్రభుత్వం నుండి వచ్చే రేషన్ సక్రమంగా ఇవ్వడం లేదని వారిపై సమగ్ర దర్యాప్తు జరిపించి మాకు రేషన్ వచ్చేటట్లు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు



పార్వతీపురం మండలం చందలింగి గ్రామానికి చెందిన వి.పెంటయ్య వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు.

సీతానగరం మండలం వెన్నెల బుచ్చంపేట గ్రామానికి చెందిన ఎం. ఈశ్వరరావు తనకి వినికిడి సమస్య ఉందని సరిగ్గా వినపడడం లేదని, వినికిడి మిషన్ మంజూరు చేయవలసిందిగా వినతి పత్రం అందజేశారు.

కొమరాడ మండలం సుందరాపురం గ్రామంలో 70 ఎకరాల భూమిని సాగు చేసుకుంటున్నామని ఆ భూమికి పట్టాదారు పాస్ పుస్తకలు మంజూరు చేయవలసిందిగా కె.చిన్నయ్య ఇతరులు అర్జీ అందజేశారు.

వీరఘట్టం మండలం వండవ గ్రామానికి చెందిన టి.రమేష్ ఎం.ఎ.బిఇడి. పూర్తి చేసియున్నానని తనకు ఉపాధి హామీ కల్పించాలని కోరారు. గరుగుబిల్లి మండలం పెద్దూరు గ్రామానికి చెందిన ఎం.దాలినాయుడు వృద్ధాప్య పెన్షన్ మంజూరుచేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి బి. జగన్నాథరావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్. ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, పౌర సరఫరాల జిల్లా మేనేజరు దేవుళ్ల నాయక్, జిల్లా సప్లయి అధికారి సూర్యారావు, జిల్లా విద్యా శాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎం.డి.గయాజుద్దీన్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మండల పార్టీ అధ్యక్షులను అభినందించిన మంత్రి అమర్నాథ్





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వైఎస్ఆర్సిపి అనకాపల్లి, కశింకోట మండల వైసిపి అధ్యక్షులుగా నియమితులైన వారిని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అభినందించారు. కశింకోట మండల పార్టీ అధ్యక్షునిగా మలసాల కిషోర్, అనకాపల్లి మండల పార్టీ అధ్యక్షునిగా పెదిశెట్టి గోవింద్ నియమితులయ్యారు. వీరు మిందిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అమర్నాథుని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తమకు పార్టీ పదవులు లభించినందుకు సహకరించిన మంత్రి అమర్నాథ్కు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మంత్రి అమర్నాథ్ పార్టీ అధ్యక్షులను అభినందించారు. రానున్న ఎన్నికలలో పార్టీని విజయ పధాన నడిపించేందుకు కృషి చేయాలని మండల, గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. పార్టీలో శ్రమించిన వారిని అధిష్టానం ఎప్పటికప్పుడు గుర్తిస్తుందని అమర్నాథ్ చెప్పారు.

అనంతరం కశింకోట మండల పార్టీ అధ్యక్షులు మలసాల కిషోర్ మాట్లాడుతూ పార్టీ తనను గుర్తించి ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని, పార్టీ కార్యకర్తలను ఎన్నికలకు కార్యోన్ముఖులను చేస్తానని చెప్పారు.

ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు, ఎంపీపీ కలగా లక్ష్మిగున్నయ్య నాయుడు, ఎంపీపీ గొర్లె సూరిబాబు, ఎంపీటీసీలు లగిశెట్టి గణేష్, అద్దంకి సతీష్, ఇందలి ముసలి నాయుడు, పసుపులేటి రామకృష్ణ, బొండా అప్పలరాజు, ఆడారి సూరప్పారావు, భూలోక నాయుడు,హనుమంత వెంకట్, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్‌లో తక్షణమే శాంతి నెలకొల్పాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అఖిల భారత విద్యార్థి సమాఖ్య - AISF సమాఖ్యల అధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏపీ మహిళ సమాఖ్య జిల్లా నాయకురాలు అత్తిలి విమల, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె. అచ్యుతరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యు.నాగరాజులు మట్లాడుతూ రెండు నెలలు నుంచి మణిపూర్ లో మహిళలపై అత్యాచారం చేసి హత్య చేసిన దారుణ ఘటనలు జరుగుతున్నా స్వదేశిలో హింసాకాండను ముక్తకంఠంతో ఖండించవలిసిన మోదీ వేలకోట్ల రూపాయలతో ప్రజాధనంతో విదేశీ పర్యటనలు చేయటం ఏమిటని ప్రశ్నించారు. ఈ హింసాకాండ పై సుప్రీం కోర్టు జోక్యం చేసుకుంటే తప్పా మోదీ మౌనం వీడకపోవటం పట్ల అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. ప్రపంచానికి భారతదేశంలో ప్రజాస్వామ్యం దిక్సూచి అన్నా మోదీ వ్యాఖ్యలపై మండిపడుతూ ఎన్‌డిఎ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బిజెపి పాలిత రాష్ట్రాల్లో, ప్రతిపక్షం హోదాలో ఉండే చోట, ఏదో చోట మత, కుల విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజాస్వామ్యం,మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని దానికి మరో ఉదాహరణ మణిపూర్ దారుణమైన ఘటనలు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మహిళలపై అత్యాచారం చేసి హత్య చేసిన దారుణ ఘటనలను దేశ పౌరులు ముక్తకంఠంతో ఖండించాలని విజ్ఞప్తి చేశారు.

నేరస్తులను కఠినంగా శిక్షించి మణిపూర్ లో శాంతిని నెలకొల్పేంతవరకు ఏ.ఐ.వై.ఎఫ్ , ఏ.ఐ ఎస్.ఎఫ్, ఎస్.ఎఫ్.ఐ.డబ్ల్యు వివిధ రూపాల్లో పోరాటాలు సాగిస్తామని తెలిపారు.

దేశంలో జాతుల మధ్య ఐక్యతకు ఆయ రాష్ట్రాల ప్రభుత్వాలు, ఎన్‌డిఎ సర్కారు కృషి చేయాలని డిమాండ్ చేశారు. విభేదాలు లేకుండా కలిసికట్టుగా ఉండే దేశ ప్రజల మధ్య కులం, జాతి,మతాల పేరిట విద్వేషాలు రెచ్చగొట్టే మతోన్మాద శక్తులను తరిమికొట్టేందుకు దేశ ప్రజందరూ సిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కెల్ల రమణ, శివాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు శేఖర్ ,సింహాచలం, మహిళ నాయకులు ఎమ్.ఏ బేగం, పద్మ, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థులకు అభినందన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం కేంద్ర గౌరీ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో కంచరపాలెం ఆశీర్వాద్ కళ్యాణమండపంలో ఉత్తమ విద్యార్థినీ విద్యార్థుల అభినందన సభ ఆదివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతి,డాక్టర్ విష్ణుమూర్తి దంపతులు. విశాఖ శాసనసభ్యులు పెతకం శెట్టి గణబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచి విద్యార్థిని విద్యార్థులకు డాక్టరేట్ సాధించిన యువతీ,యువకులను అభినందించారు. అనంతరం వారికి స్కాలర్ షిప్ లు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా ఎంపీ దంపతులను కేంద్ర గౌరీ సేవా సంఘం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమం లో కేంద్ర గౌరీ సేవా సంఘం అధ్యక్షులు బుద్ధ శివాజీ , కేంద్రం విద్యా మంత్రిత్వ శాఖ న్యూఢిల్లీ బుద్ధ చంద్రశేఖర ,ప్రముఖ వైద్యులు డాక్టర్ బుద్ధ మురళీ సంతోష్ , ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఆడారి పూరి జగన్నాథం మాస్టర్ , ప్రధాన కార్యదర్శి ఆడారి లచ్చ అప్పారావు , కార్యవర్గ సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు ,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద ఆశ్రమ వాసికి పెద్దదిన కార్యం జరిపిన వివేకానంద సంస్థ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ నందు కొన్ని సంవత్సరాలుగా ఆశ్రయం పొందుతున్న ఆశ్రమ వాసి మజ్జి. కాంతం మొన్న 16వ తేదీన స్వర్గస్తులైంది. వివేకానంద సంస్థ వారు చిన్న దినం, పెద్ద దిన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈరోజు నిర్వహించిన పెద్దదినం కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా యువ నాయకులు ద్రోణం రాజు. శ్రీ వాత్సవ సూర్యకాంతం చిత్రపటానికి పూలమాలవేసి అర్పించారు. అనంతరం పేదవారికి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాత్సవ గారు మాట్లాడుతూ, ఇంట్లో సభ్యులు కూడా ఇంత ఘనంగా కార్యక్రమాలు చేయరు. సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు, కాశీ గంగా నదిలో కాంతం అస్థికలను కలిపి ఆమె ఆత్మకు శాంతిని చేకూర్చారు. వివేకానంద సంస్థ వారు మాత్రం ఇంత ఘనంగా దహన సంస్కారాలు, కాశీ గంగా నదిలో అస్తికులు కలపడం, చిన్న దినం, పెద్దదినం కార్యక్రమాలు నిర్వహించడం, అన్నదానాలు జరపడం, వస్త్ర దానాలు చేయడం ఆశ్రమ వాసులు ఎవరు చనిపోయిన ఇదేవిధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అలాంటి సంస్థ వారిని, సంస్థ సభ్యులు నీ శ్రీ వాత్సవ్ గారు అభినందించార. అనంతరం అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అప్పారావు గారు, సంస్థ సభ్యులు పైడ్రాజు, ముత్యాల రావు, లక్ష్మణరావు, ఈశ్వర్ రావ్, మరియు మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్ 1967 సేవలను వినియోగించుకోవాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వినియోగదారుల హక్కులు, ఆహార, పౌరసరఫరాలు, వ్యవసాయ శాఖల సమస్యల పరిష్కారానికి ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్ టోల్ ఫ్రీ నెంబర్ 1967 సేవలను సద్వినియోగం చేసుకోవాలని వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కాంద్రేగుల వెంకటరమణ వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. పబ్లిక్ ఫోరం కార్యాలయంలో ఆదివారం జరిగిన వినియోగదారుల సంఘాల ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థ, బియ్యం కార్డు, గ్యాస్, పెట్రోల్ బంకులు, రైతు బజార్లు, తూనికలు కొలతల శాఖ, ఔషధ నియంత్రణ, హాల్ మార్కు, ఐఎస్ఐ మొదలగు వినియోగదారుల వ్యవహారాలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కాల్ సెంటర్ దిక్సూచిగా నిలుస్తుందన్నారు. వినియోగదారుల హక్కుల రక్షణ, చైతన్యం తీసుకురావడం ప్రధాన లక్ష్యాలుగా ఇంటిగ్రేటెడ్ కాల్‌సెంటర్‌ను రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిందన్నారు. ప్రభుత్వాదేశాల మేరకు తక్షణం మండల వినియోగదారుల సమాచార కేంద్రాలు, విద్యా సంస్థల్లో కన్సూమర్ క్లబ్‌లు, వినియోగదారుల రక్షణ మండలిని జిల్లాలో ఏర్పాటు చేయాలని, వినియోగదారుల రక్షణ చట్టం-2019 ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని కాంద్రేగుల వెంకటరమణ డిమాండ్ చేశారు. సమావేశంలో కన్సూమర్ రైట్స్ సేఫ్‌గార్డింగ్ సొసైటీ అధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ, వినియోగదారుల సంక్షేమ సంఘం కార్యదర్శి టి.వి.రమణ (చోడవరం), వినియోగదారుల సంఘాల ప్రతినిధులు ఎస్.నూకరాజు (రాంబిల్లి), బి.జగ్గఅప్పారావు (మునగపాక) తదితరులు పాల్గొన్నారు.

# పెదవాల్తేర్‌లో టిడ్కో గృహాల కేటాయింపుల్లో జరిగిన అవినీతి పై విచారణ చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖ నగర పాలక సంస్థ పరిధిలోని పెదవాల్తేరు జాలరి పేటలో నిర్మించిన ఆదర్శగ్రామం గృహాల కేటాయింపులో పెద్ద ఎత్తున అక్రమాలు, అన్యాయాలు జరిగాయన్నారు. అర్హులకు కాకుండా పైరవీకారులకు గృహాలను మంజూరు చేశారు అని ఆరోపించారు. ఇక్కడ నిర్మించిన 120 గృహాలను నిజమైన లబ్ధిదారులకు కేటాయించాలన్నారు. అయితే, అందుకు విరుద్ధంగా గతంలో లబ్ధిదారులు కాని వారికే తిరిగి కేటాయించారు. అర్హులు కాని స్థానికేతరులకు కూడా కేటాయించారు. నగరపాలక సంస్థ యుసిడి ప్రాజెక్టు డైరెక్టర్ స్థానిక అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కై ఏకంగా 20 గృహాలను విక్రయించుకున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటిపై క్షుణ్ణంగా విచారం జరిపి అక్రమంగా జరిగిన గృహ కేటాయింపులను రద్దుచేసి అర్హులైన స్థానికులకే గృహాలను మంజూరు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్.

నగరపాలక సంస్థ యుసిడిలో పనిచేసే సమన్వయకర్తల పోస్టుల కోసం పలువురు ఆర్పిల నుంచి కొందరు అధికారులు మూడు లక్షల చొప్పున లంచాలు వసూలు చేశారు. ఈ పోస్టుల కోసం ఐదు లక్షల రూపాయలకు బేరాలు ఆడి అడ్వాన్స్‌గా మూడు లక్షల రూపాయలను ఒక అడిషనల్ కమిషనర్, కొందరు యు సి డి అధికారులు వసూలు చేశారు. వీరికి హామీ ఇచ్చిన విధంగా పోస్టుల నియామకం జరగలేదు. ఈ వ్యవహారంపై విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయటంతో పాటు లంచగొండి అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు మూర్తి యాదవ్.

మహా విశాఖ నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగా ఉన్న సెంటర్ పార్క్ ఫుడ్ కోర్ట్ ఏర్పాటుకు కేవలం 26 మందికే యు సి డి అనుమతులు మంజూరు చేసింది. అయితే ఇప్పుడు దాదాపు 160 మంది అక్కడ వ్యాపారం చేస్తున్నారు. వీరెవరికీ అనుమతులు లేవు. దీనిపై ఏర్పాటైన డిప్యూటీ మేయర్ నేతృత్వంలోని కమిటీ అక్రమ వ్యాపారుల నుంచి లంచాలు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఎదురుగా జరుగుతున్న ఈ భారీ కుంభకోణంపై అధికారులు దృష్టి సారించకపోవడం విడ్డూరం అన్నారు. వెంటనే జోక్యం చేసుకొని సెంట్రల్ పార్క్ ఫుడ్ కోర్ట్ షాపులపై విచారణ జరిపి నిజమైన అర్హులను మాత్రమే అనుమతించాలని, మిగిలిన వారిని అక్కడ నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. వ్యాపారులతో కుమ్మక్కై లంచాలు వసూలు చేస్తున్న నగరపాలక సంస్థ ప్రజాప్రతినిధులు సంబంధిత యూసిడి అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు పీతల మూర్తి యాదవ్.

# అనంతలక్ష్మికి జగన్‌ని విమర్శించే స్థాయి లేదు : కృపా జ్యోతి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఒకరిని విమర్శించేటప్పుడు మన స్థాయి ఏంటో మనం తెలుసుకోవాలి వైయస్ జగన్మోహన్ రెడ్డిని విమర్శించే స్థాయి నీది కాకపోయినా నీ పదవిని కాపాడుకోవడానికి నువ్వు పడే తపన చూస్తే నవ్వొస్తుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా మహిళా అధ్యక్షురాలు కృపా జ్యోతి పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో తెలిపారు.

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత నూటికి నూరు శాతం మహిళలకు లబ్ధి చేకూరుతున్న విషయం నీవు తెలుసుకోలేకపోవడం అనేది నీ స్థాయిని తెలియజేస్తుందని, దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేనటువంటి కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించడం టిడిపి నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని వైసీపీ నగర అధ్యక్షురాలు కృపా జ్యోతి అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిత్యం ప్రజల మనిషిగా మన్ననలను పొందుతున్న జగన్మోహన్‌రెడ్డిపై టిడిపి నాయకులు అవాకులు చెవాకులు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. టిడిపి వారి మాట తీరు చూస్తుంటే దెయ్యాలు వేదాలు పల్లించినట్లుగా ఉందని ఆమె తెలిపారు. రానున్న ఎన్నికలలో వైసిపి పార్టీకి ప్రజలు పట్టం కడతారనే ఉద్దేశంతో ఇలాంటి మాటలు మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. మందబుద్ధి గల టిడిపి నాయకులు గెలవలేని నిస్సాహాయ స్థితిలో ఇటువంటి మాటలు మాట్లాడుతున్నారని తెలియజేశారు. టిడిపి హయాంలో వనజాక్షి అనే మహిళపై ఎమ్మెల్యే దాడి చేస్తే ఆ ప్రజాప్రతినిధికి వత్తాసు పలికిన మహిళా నాయకురాలు అనిత ఈరోజు రాష్ట్రంలో మహిళలపై దాడులు జరుగుతున్నాయని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. దేశవ్యాప్తంగా ఎక్కడా లేనటువంటి దిశ యాప్‌ను మొట్టమొదటిసారిగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారంటే తమ పార్టీ మహిళా పక్షపాతని ఆమె తెలియజేశారు. టిడిపి నాయకురాలు అనంతలక్ష్మి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై మాట్లాడిన మాటలు ఆమె స్థాయి కాదని ఆమె తెలిపారు. ఇటువంటి మాటలు మరల రిపీట్ చేస్తే ఊరుకోమని తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మహిళా విభాగం జోనల్ ఇన్‌చార్జ్ పీలా వెంకటలక్ష్మి, సింహాచలం ట్రస్ట్ బోర్డు మెంబర్ శ్రీదేవి వర్మ రోజా రాణి, కారి శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 43 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర పోలీస్ కమిషనర్ Dr. సి.యం త్రివిక్రమ వర్మ, ఐ.పీ.ఎస్ వారి ఆదేశాలతో నగర పోలీసు అధికారులు, సిబ్బంది జూలై 23న ఇసుక, మద్యం, NDPS కేసులు, పేకాట, కోడి పందాలు వంటి గేమింగ్లు, టౌన్ న్యూసెన్స్ కేసులు (T.N Act), బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు.

నగరంలో పలు ప్రాంతాలలో 43 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు.

పోలీసులు, సెబ్ అధికారులు గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన తరగతులు నిర్వహించారు. అనుమానిత ప్రదేశాలను, పార్సెల్ గోడౌన్లను మరియు షాపులను తనిఖీ చేశారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 80 మందిపై కేసులు నమోదు చేశారు.

నగరంలో డ్రింక్ అండ్ డ్రైవ్ నందు 96 కేసులు నమోదు చేయబడ్డాయి. ఎం.వి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 1659 కేసులు నమోదు చేశారు. ఆటో వయోలేషన్ కేసులు 172 నమోదు చేశారు. నగర సి.పి ప్రత్యేక అదేశాలతో నగరంలోని మహిళలకు, విద్యార్థినులకు మరియు ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పిస్తున్నారు.

నగర పోలీసులు వాహన తనిఖీలు, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయడం, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించడం, దిశా పెట్రోలింగ్, బీచ్ సాండ్ బందో బస్త నిర్వహిస్తూ ట్రాఫిక్ భద్రత నియమాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు.



మహిళా పోలీసులు తమ పరిధిలోని సైబర్ క్రైమ్స్, లోన్ యాప్స్, ఓటిపి ఫ్రాడ్స్ మరియు తక్కువ వడ్డీకి సులభతరమైన లోన్లు ఇస్తామని చెప్పి జరిగే మోసాల పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

నగరంలో పెదగంట్యాడ, గంగవరంపోర్టు నిర్వాసిత కార్మికులు వారి సమస్యలకై పోర్టు యాజమాన్యానికి వ్యతిరేకంగా చేపడుతున్న ఆందోళనలు సామరస్య వాతావరణంలో జరిగే విధముగా పటిష్ట బందోబస్తు చర్యలు ఏర్పాటు చేయడం జరిగినది.

సి.పి అదేశాలతో నిర్విరామముగా పనిచేయు రెండు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పూర్తి స్థాయి సిబ్బందితో మూడు షిఫ్టులుగా నిర్వహిస్తారు. నగరంలోని తగరపువలస మరియు అగనంపూడి సమీపంలో ఏర్పాటు చేసిన ఈ చెక్ పోస్టులు నిరంతరం వాహన తనిఖీలు చేస్తూ ఎటువంటి అక్రమ రవాణా జరగకుండా నగర భద్రతను మరింత పటిష్టం చేశారు.

# లారీ ఢీకొని ఎన్టీఆర్ విగ్రహం ధ్వంసం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక విజయరామరాజుపేట జంక్షన్‌లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాన్ని గుర్తు తెలియని లారీ ఆదివారం అర్ధరాత్రి సమయంలో ఢీ కొట్టడంతో విగ్రహం పూర్తిగా ధ్వంసం అయ్యింది. సమాచారం అందిన మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ ఘటనపై స్థానిక టీడీపి నాయకులనుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కారకులైన వారు విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలపడంతో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు శాంతించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మళ్ళ సురేంద్ర, పోలారపు త్రినాథ్, ఆళ్ళ రామచంద్రా రావు, సబ్బవరపు గణేష్, కర్రి బాబీ, పిట్ల రాజు, ఏళ్ళంకి సత్తిబాబు, వేగి కృష్ణ, వానపల్లి కోటేశ్వరరావు, భాను చంద్ర అఖిల్, పిట్ల హరీష్, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలకు మహర్దశ



**విజయనగరం:** ఇకనుంచీ చిరుధాన్యాలు సిరులు కురిపించనున్నాయి. రైతు కష్టానికి తగిన గిట్టుబాటు ధర లభించడంతోపాటు, చిరుధాన్యాల సాగుకు మరింత ప్రోత్సాహం లభించనుంది. ఎల్.కోట మండలం రేగ గ్రామంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్‌ను సి.ఎం. వైఎస్ జగన్ మోహనరెడ్డి ప్రారంభించనున్నారు. మంగళవారం ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి, తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో ఈ ఫ్యాక్టరీని ప్రారంభిస్తారు.

**రూ.4 కోట్లతో ప్రాసెసింగ్ యూనిట్**

రాష్ట్రీయ కృషి వికాశ యోజన పథకం క్రింద, సుమారు రూ.4.06 కోట్ల రూపాయల వ్యయంతో, ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఈ యూనిట్‌ను ఏర్పాటు చేసింది. కొత్తవలస ప్రాంతానికి చెందిన సుమారు 1500 మంది చిన్న సన్నకార మహిళా రైతులు సభ్యులుగా ఉన్న ఆరోగ్య రైతు ఉత్పత్తిదారుల సంఘం ఈ ప్రాసెసింగ్ యూనిట్‌ను నిర్వహిస్తుంది. దీనిద్వారా ప్రత్యక్షంగా 30 మందికి ఉపాధి లభిస్తుంది. ప్రధానంగా రాగి పంట ఈ యూనిట్‌కు ముడిసరుకు కానుంది. ఇక్కడ రాగులను శుభ్రపరచడంతో పాటు, రాగి పిండి, మిల్లెట్ బిస్కెట్లు, న్యూట్రిషన్ పౌడర్స్, వర్మిసెల్లీ, ఫ్లేక్స్ తదితర ఆహార పదార్థాలను ఇక్కడ ఉత్పత్తి చేయనున్నారు. వీటితో పాటుగా జొన్నలు, కొర్రలు, సామలు, సజ్జలు తదితర రకాల చిరుధాన్యాలను కూడా ఇక్కడ ప్రాసెస్ చేసి విక్రయిస్తారు. ఈ యూనిట్‌లో ఏర్పాటు చేసిన మిషనరీ ద్వారా గంటకు 500 కిలోల చిరుధాన్యాలను ప్రాసెస్ చేయడంతోపాటుగా, గంటకు 300 కిలోల రాగిపిండి, 200 కిలోల మిల్లెట్ ఫ్లేక్స్, 40 కిలోల కుకీస్, 30 కిలోల మిక్సర్ ఉత్పత్తి జరుగుతుంది. విజయనగరం, అల్లూరి సీతారామ రాజు, పార్వతీపురం మన్యం జిల్లాల నుంచి చిరుధాన్యాలను కొనుగోలు చేస్తారు.

**పెరగనున్న చిరుధాన్యాల సాగు**

జిల్లాలో చిరుధాన్యాల సాగు భారీగా విస్తరించనుంది. చిరుధాన్యాల పంటలకు ఉత్తరాంధ్ర ఎంతో అనుకూల ప్రాంతం. ఇటీవల కాలంలో బిపి, షుగర్ లాంటి జీవన శైలి వ్యాధులు ఎక్కువైపోతుండటంతో, ప్రజల దృష్టి చిరుధాన్యాల వైపు మళ్లింది. ఆరోగ్యం, పోషకాల కోసం చిరుధాన్యాల వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. ఈ ఏడాదిని చిరుధాన్యాల సంవత్సరంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించడం, కేంద్ర ప్రభుత్వం మిల్లెట్ మహోత్సవాలను నిర్వహిస్తుండంతో, చిరుధాన్యాలవైపు అందరి దృష్టి మళ్లింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం కూడా చిరుధాన్యాల సాగును ప్రోత్సహిస్తోంది. రేషన్ డిపోల ద్వారా రాగి పిండి సరఫరా చేయడానికి నిర్ణయించింది. దీనికోసం రాగిపంట ఎంత పండించినా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉంది. విజయనగరం జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టి, రాగి పంట సాగును రెట్టింపు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికను రూపొందించింది. దీనిలో భాగంగా అధిక దిగుబడి, పోషకాలనిచ్చే రాగి వంగడాలను రైతులకు అందిస్తోంది. జిల్లాలో ఖరీఫ్‌లో రాగి పంట సాధారణ విస్తీర్ణం 32 హెక్టార్లు కాగా, దానికి ఈ ఏడాది 844 హెక్టార్లకు పెంచడానికి నిర్ణయించారు. అలాగే రబీలో రాగి సాగు 1000 హెక్టార్లు ఉండగా, దానిని నాలుగింతలు చేసి, సుమారు 4000 హెక్టార్లకు పెంచాలన్న ప్రణాళికను రూపొందించారు.

**మిల్లెట్స్ సాగుకు ప్రోత్సాహం**

జిల్లాలో చిరుధాన్యాల సాగును పెంచేందుకు అన్నివిధాలా కృషి చేస్తున్నాం. రైతుకు మేలైన విత్తనాలను అందించడంతో పాటుగా, మార్కెటింగ్ సౌకర్యాలను విస్తృతం చేస్తాం. ముఖ్యంగా రాగి పంటకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్లను స్థాపించడానికి ముందుకు వచ్చేవారికి జిల్లా యంత్రాంగం నుంచి సంపూర్ణ సహకారాన్ని అందిస్తాం.

# మెరుగైన ఫీచర్లతో వందే భారత్ కోచ్‌లు



**ఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన వందే భారత్ రైళ్లు క్రమంగా అన్ని రాష్ట్రాల్లోనూ పట్టాలెక్కుతున్నాయి. భారతీయ రైల్వే నెట్‌వర్క్‌లో ఆధునిక తరం రైళ్లగా ఇవి ఆవిర్భవించాయి. వీటిలో ప్రయాణికుల భద్రత కోసం ఆధునిక ఫీచర్లను పరిచయం చేయడంతోపాటు, సాంకేతికంగా కూడా వీటిని ఉన్నతంగా రూపొదించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 25 వందే భారత్ రైళ్లు ప్రయాణిస్తున్నాయి. త్వరలో మరిన్ని రైళ్లను అందుబాటులోకి తీసుకురావాలని కేంద్రం భావిస్తోంది.

ప్రస్తుతం నీలం రంగులో ఉన్న వందే భారత్ రైళ్లను నడుపుతున్నారు. త్వరలో కాషాయ రంగులో ఉన్న వందే భారత్ రైళ్లు కూడా రానున్నాయి. ఈ క్రమంలోనే వందే భారత్ కోచ్‌లలో ప్రయాణికుల సౌకర్యార్థం కొన్ని ఫీచర్లను మరింత మెరుగుపరచనున్నారు. ఇటీవల చెన్నైలోని ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ సందర్శించారు. ఈ సందర్భంగా వందే భారత్ రైళ్లలో కొన్ని మార్పులు చేయనున్నట్లు ప్రకటించారు. ఇంతకీ వందే భారత్‌లో కొత్తగా ఏమేం మారబోతున్నాయో తెలుసుకుందాం.

వందే భారత్ కోచ్‌లలో ప్రయాణికులు కూర్చునే సీట్ల కుషన్ గట్టిగా ఉందనే విమర్శలు వినిపిస్తున్న నేపథ్యంలో కొత్త కోచ్‌లలో మెత్తటి కుషన్‌లను ఉపయోగించనున్నారు. అలాగే, ఎగ్జిక్యూటివ్ చైర్‌కార్ సీట్ల రంగును రెడ్ నుంచి బ్లూకు మార్చడంతోపాటు, ఫుట్‌రెస్ట్‌ను మరింత పొడిగించనున్నారు. వీటితోపాటు సీట్ల వెనుక మ్యాగజైన్ బ్యాగ్స్ కూడా ఏర్పాటు చేయనున్నారు.

ప్రయాణ సమయంలో మరింత సౌకర్యవంతంగా ఉండేందుకు సీటు రిక్లైనింగ్ యాంగిల్‌ను పెంచనున్నారు. దీంతో ప్రయాణికులు తమ సీట్లను మరింత వెనక్కి జరపొచ్చు. దివ్యాంగుల వీల్‌ఛైర్ కోసం ప్రత్యేక పాయింట్‌ను ఏర్పాటు చేసి, అక్కడే వారికి సీటు కేటాయించనున్నారు.

అత్యవసర సమయాల్లో ప్రయాణికులు లోకో పైలట్‌తో మాట్లాడేందుకు ప్రస్తుతం ఉన్న వాటి స్థానంలో బోర్డర్‌లెస్ ఎమర్జెన్సీ టాక్‌బ్యాక్ యూనిట్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ప్రయాణికులకు సులువుగా అందుబాటులో ఉండేలా హ్యామర్ బాక్స్ కవర్‌లో మార్పులు చేయనున్నారు. కోచ్‌లో అగ్ని ప్రమాదాలను గుర్తించే ఏరోసోల్ ఫైర్ డిటెక్షన్ వ్యవస్థను మరింత మెరుగుపరచనున్నారు.

ప్రయాణికులకు మెరుగైన ఎయిర్ కండిషనింగ్ కోసం ఎయిర్‌టైట్ ప్యానల్స్‌లో మార్పులు చోటుచేసుకోనున్నాయి. అత్యవసర సమయాల్లో రైలును ఆపేందుకు ఉపయోగించే ఎమర్జెన్సీ పుష్ బటన్‌ను లోకో పైలట్‌కు సులువుగా యాక్సెస్ చేసేందుకు వీలుగా మార్పులు చేయనున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఒక కోచ్ నుంచి మరో కోచ్‌లో ఏం జరుగుతుందనేది తెలిసేందుకు వీలుగా అసెంబ్లీ యూనిట్ డోర్ ప్యానల్స్‌ను మరింత పారదర్శకంగా రూపొందించనున్నారు.

సీట్ల కింద ఉండే మొబైల్ ఛార్జింగ్ పాయింట్లను సులువుగా యాక్సెస్ చేసేలా వాటిలో మార్పులు చేయనున్నారు. ఇవే కాకుండా టాయిలెట్‌లో లైటింగ్ మెరుగుపరచడంతోపాటు, వాష్ బేసిన్ సైజ్‌లు పెంచడం, వాటర్ ట్యాప్‌లు, టాయిలెట్ హ్యాండిల్స్ వంటి వాటిలో కూడా మార్పులు చేస్తున్నారు.

వందే భారత్ రైళ్లలో కోచ్‌ల మధ్య మెరుగైన కనెక్టివిటీ కోసం యాంటీ క్లైంబర్స్ అనే కొత్త భద్రతా వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నారు. ఈ వ్యవస్థను వందే భారత్‌తోపాటు, అన్ని రైళ్లలో ఏర్పాటు చేస్తామని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

ప్రస్తుతం వందే భారత్ రైళ్లలో ఏసీ ఛైర్‌కార్ కోచ్‌లు మాత్రమే ఉన్నాయి. త్వరలోనే స్లీపర్ కోచ్‌లను పరిచయం చేయాలని రైల్వే శాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ మేరకు 120 స్లీపర్ కోచ్‌ల తయారీ కోసం రష్యాకు చెందిన ట్రాన్స్ మాష్ హోల్డింగ్‌తో భారత్‌కు చెందిన రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ ఒప్పందం చేసుకుంది. మరో 80 స్లీపర్ కోచ్‌లను భెల్‌తో కలిసి టిటాగర్ వ్యాగన్స్ లిమిటెడ్ తయారుచేయనుంది.

# పాఠశాల జిమ్ పైకప్పు కూలి 11 మంది మృతి



చైనాలోని ఓ పాఠశాల జిమ్ పైకప్పు కూలడంతో 11 మంది మృతి చెందారు. పలువురు శిథిలాల కింద చిక్కుకుపోయి ఉంటారని భావిస్తున్నారు. ఈశాన్య చైనాలోని హెలాంగ్‌జియాంగ్ ప్రావిన్స్‌లోని క్విక్విహార్‌లో ఈ ప్రమాదం చోటు చేసుకొంది. ప్రమాదం జరిగిన సమయంలో దాదాపు 19 మంది జిమ్‌లో ఉన్నట్లు సమాచారం. వీరిలో నలుగురు ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మృతుల్లో చాలా మంది చిన్నారులున్నారు.

ఈ ఘటనకు బాధ్యుడిగా భావిస్తున్న ఓ వ్యక్తిని అధికారులు అరెస్టు చేశారు. నిర్మాణానికి వినియోగించిన పెర్‌లైట్ అనే ఓ పదార్థాన్ని పనుల అనంతరం పైకప్పు మీదే ఉంచేశారు. దీంతో భారీగా వర్షం పడిన సమయంలో అది నీరు మొత్తాన్ని పీల్చుకొని బరువు పెరిగిపోయింది. ఫలితంగా పైకప్పు కూలిపోయినట్లు తెలుస్తోంది.

చైనాలో సురక్షితా ప్రమాణాలు పాటించకపోవడంతో ప్రమాదాలు జరగడం ఇటీవల కాలంలో సాధారణంగా మారిపోయింది. గత నెలలో ఓ రెస్టారంట్‌లో పేలుడు సంభవించి 31 మంది చనిపోయారు. ఈ ఘటనపై అప్పట్లో దేశాధ్యక్షుడు షీజిన్‌పింగ్ స్పందించారు. ప్రమాదకర పరిస్థితులను సరిదిద్దాలని ఆయన అధికారులకు సూచించారు. అంతకుముందు కూడా ఓ బొగ్గుగనిలో ప్రమాదం సంభవించి 53 మంది ప్రాణాలు కోల్పోయారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు మంత్రి అమర్నాథ్ ఆదేశాలు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధిత అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆదేశించారు. అనకాపల్లి మండలం కొండుపాలెం, చేనుల అగ్రహారం గ్రామాలలో ఎంపీపీ గొర్లె సూరిబాబు ఆధ్వర్యంలో సోమవారం జరిగిన గడపగడపకు కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గడపగడపకు వెళ్లి లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలను సంబంధించిన బ్రోచర్లను అందజేశారు. ఈ గ్రామాలలో స్థానికులు మంత్రిని కలిసి వ్యక్తిగత సమస్యలు తెలియజేసుకున్నారు. ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్లు కొన్ని సాంకేతిక కారణాలవల్ల అందలేదని ఒకరిద్దరు మంత్రి అమర్నాథ్ దృష్టికి తీసుకురాగా వెంటనే సంబంధిత సిబ్బందిని పిలిచి వీలైనంత త్వరగా ఈ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. కాగా ఈ గ్రామంలో కాలువల నిర్మాణానికి 20 లక్షల రూపాయలు ఇస్తున్నట్లు మంత్రి అమర్నాథ్ ప్రకటించారు.చేనుల అగ్రహారం గ్రామంలో ఒక వీధిలో తమకు రోడ్డు లేదంటూ మహిళలు మంత్రి అమర్నాథ్ వద్ద వాపోయారు. వెంటనే స్పందించిన ఆయన ఆ విభాగానికి చెందిన అధికారులను పిలిచి, రోడ్డు ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయమనిమంత్రి ఆదేశించారు. మంత్రి అమర్నాథ్ అక్కడ ఉండగానే, సిబ్బంది దీనికి సంబంధించిన కార్యాచరణకు దిగటం గమనార్హం. అలాగే ఈ గ్రామంలోని పెద్ద కాలువ పూడిక తీయించేందుకు తీయించేందుకు 30,000 రూపాయలు కేటాయిస్తున్నట్టు మంత్రి అమర్నాథ్ చెప్పారు

ఇదిలా ఉండగా కొండుపాలెం గ్రామంలో 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అంతర్గత సిమెంట్ రోడ్లను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. అలాగే 10 లక్షల రూపాయలతో నిర్మించిన కాలువలను ఆయన ప్రారంభించారు. ఇదే గ్రామంలో 13.8 లక్షల రూపాయల వ్యయంతో నాడు నేడు పథకం కింద అభివృద్ధి చేసిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. అదేవిధంగా 10.30 లక్షల రూపాయలతో నిర్మించిన 20 కిలో లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంకును కూడా మంత్రి ఈ సందర్భంగా ప్రారంభించారు. కాగా ఈ గ్రామంలోని కుమ్మరి వీధిలో నూకాలమ్మ తల్లి ఆలయ నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయిందని ఆలయ కమిటీ సభ్యులు మంత్రి అమర్నాథ్ దృష్టికి తీసుకువచ్చారు. గుడి నిర్మాణాన్ని పూర్తి చేయాలనివారు అమర్నాథ్ అభ్యర్థించారు. దీనిపై స్పందించిన ఆయన వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిటీ సభ్యులకు ఆయన సూచించారు. ఇదిలా ఉండగా చేనుల అగ్రహారం గ్రామంలో అమ్మవారి ఆలయాన్ని , ఆలయ ఆవరణలో ఉన్న బోర్వెల్ ను ప్రారంభించి, ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు.

అనంతరం మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ తన నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలలో చాలావరకు సమస్యలు పరిష్కరించామని, గర్భగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి తను వెళ్ళినప్పుడు తన దృష్టికి వచ్చిన సమస్యలను అక్కడికి ఒకటే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నానని చెప్పారు. గతంలోఏ ప్రభుత్వం కూడా ఇటువంటి చర్యలు తీసుకోలేకపోయిందని పాదయాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకొని జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల వారి సమస్యలను పరిష్కరించేందుకు అనేక కార్యక్రమాలు రూపొందించారని ఆయన చెప్పారు కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా అవార్డుల ఎంపిక

## జులై 27, 8వ వర్ధంతి వేడుకలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దివంగత భారత రాష్ట్రపతి అబ్దుల్ కలాం గారి పేరున స్థాపించిన ఇంటర్నేషనల్ యునైటెడ్ కలాం ఫౌండేషన్ మధురై, ప్రతి ఏడాది అవార్డుల ఎంపికలో భాగంగా ఆంధ్రప్రదేశ్ నుండి ఆరుగురిని వివిధ శాఖల నుండి ఎంపిక చేసినట్లు. ఏ.పి. రాష్ట్ర కలాం ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు మమ్ముల తిరుపతిరావు జంగం జోషిలు ఒక ప్రకటనలో తెలిపారు.

అంజరాయ్, కె వెంకటరావు, మహంతి వాసుదేవరావు, ప్రభాకర్ రావు , బెస్ట్ సోషల్ వర్కర్స్. ఈశ్వరరావు, బెస్ట్ స్మార్ట్ ఫిలిం డైరెక్టర్. కె. హెూమా ప్రియ ,బెస్ట్ యూత్. అవార్డులు ఎంపిక చేయగా. ఈ కార్యక్రమానికి ఏపీ రాష్ట్ర నుంచి ఫౌండేషన్ ప్రతినిధులు. సిహెచ్ .స్వాతి శ్రీ, జి.చిరంజీవి, సి.హెచ్.కృష్ణ ,వర్కింగ్ ప్రెసిడెంట్. తదితరులు పాల్గొన్నారు.


క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8885687610,
7981904385

We Assist in Subsidy Documentation
STATE SUBSIDY (AP Food Processing / DIC)
PMEGP (ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం)
NABARD - Warehouse, Seed & Ginning etc.,
AIF - Agri Infra Fund - 3% Interest తగ్గింపు
EPCG - GST Refund (తగ్గింపు)
SFAC - Interest Free Loan on Agro Industries
Horticulture Farming మీద 35% Subsidy
NLM - 50% Subsidy కోళ్ళు, గొర్రెలు, పందులు పెంపకము
సెక్యూరిటీ ఉన్న బ్యాంకు లోన్స్ చెయ్యబడును.
అన్ని Industries కు Project Reports (DPRs) చేయబడును
9391886668 / 8712977749
Dhruva Projects & Industrial Subsidy Consultants


# అసంతృప్తి వ్యక్తమైన వినతులపై ప్రత్యేక దృష్టి



**విజయనగరం:** జగనన్నకు చెబుదాంలో వచ్చిన వినతులు పరిష్కరించిన తీరుపై ఆయా అర్జీదారులు సంతృప్తి చెందనట్లయితే ఆయా వినతులను మళ్లీ పరిశీలించి సంతృప్తికర రీతిలో పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి ఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. ఇటువంటి వినతుల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యకంగా దృష్టి సారించాలన్నారు. దీనితోపాటు స్పందనకు కొన్ని సమస్యలపై పదేపదే వస్తున్న వినతుల పరిష్కారానికి అధికారులు సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. గత వారంలో అసంతృప్తి వ్యక్తమైన వినతుల పరిష్కారంపై జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి సోమవారం జిల్లా అధికారులతో సమీక్షించారు. పశు సంవర్ధక, గృహనిర్మాణం, విద్యుత్, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్, పౌరసరఫరాలు, సాంఘిక సంక్షేమ గురుకులాలు తదితర శాఖలకు సంబంధించి 96 వినతుల పరిష్కారంపై అర్జీదారుల నుంచి అసంతృప్తి వ్యక్తమైందని పేర్కొంటూ ఆయా వినతుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలపై శాఖల వారీగా కలెక్టర్ సమీక్షించారు. మినీ గోకులం బిల్లులకు సంబంధించి డ్వామా, పశుసంవర్ధక శాఖ అధికారులు సంయుక్తంగా సమస్యను పరిష్కరించాలని సూచించారు.

**గ్రీవెన్సుకు 223 వినతులు**

కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 223 వినతులు అందాయి. జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డి.ఆర్.ఓ. గణపతిరావు, ఆర్.డి.ఓ. ఎం.వి.సూర్యకళ, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు సూర్యనారాయణ, సుదర్శన దొర, పద్మలత తదితరులు వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. రెవిన్యూ శాఖకు సంబంధించి 142, గ్రామవార్డు సచివాలయాల శాఖకు 42, పంచాయతీరాజ్ విభాగానికి17, గృహనిర్మాణానికి 09, డి.ఆర్.డి.ఏ.కు 05, మునిసిపల్ శాఖకు 04, విద్యుత్ శాఖకు 03, వైద్య ఆరోగ్యశాఖకు 01 వినతులు అందాయి.

# శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి పదవి ప్రమాణ స్వీకారం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ మరియు ఆంధ్ర ప్రదేశ్ ధార్మిక పరిషత్ వారి ఉత్తర్వులు అనుసరించి విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం పరిధిలో మెయిన్ రోడ్ లో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలిని విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆలయ కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాథరావు ధర్మ కర్తల మండలి సభ్యులచే పదవి ప్రమాణ స్వీకారం చేయించారు.

ధర్మ కర్తల మండలి సభ్యులుగా వడ్డాది దిలీప్ కుమార్, అడపా శివ, బత్తుల రాము, గుత్తి రత్నం, ఎలమంచిలి సంతోష్ కుమార్, బోను కల్యాణి, పొన్నాడ శారద ప్రమాణ స్వీకారం చేశారు.

ధర్మకర్తల మండలి చైర్మన్‌గా వడ్డాది దిలీప్ కుమార్‌ని పై సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సభ్యులందరినీ అభినందిస్తూ సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తూ దేవాలయ అభివృద్ధికి తోడ్పడుతూ ఆలయ పరిరక్షణకై శ్రమిస్తూ భక్తుల మన్నలను పొందేలాగ ప్రభుత్వమునకు, దేవాలయానికి మంచి పేరు ప్రతిష్ఠలు తీస్కొనిరావాలని ఆకాంక్షిస్తూ సుభాభినందనలు తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో 30వార్డ్ కార్పొరేటర్ శ్రీమతి కోడూరు అప్పలరత్నం, వార్డ్ ప్రెసిడెంట్ శ్రీ దశమంతుల మాణిక్యాల రావు, వార్డ్ ఇంచార్జ్ పెంటపల్లి సత్యనారాయణ, శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్మన్ శ్రీమతి కొల్లి సింహాచలం, శ్రీ నీలమ్మవేప చెట్టు చైర్మన్ బొర్రా విజయలక్ష్మి, శ్రీనివాస్ రెడ్డి, 31వార్డ్ కార్పొరేటర్ బిపిన్ కుమార్ జైన్, జెసిఎస్ ఇంచార్జ్ పీతల వాసు, 36వార్డు ప్రెసిడెంట్ మాసిపోగు రాజు, 35వార్డు ప్రెసిడెంట్ అలుపన కనకరెడ్డి, స్టేట్ డైరెక్టర్ లు నీలాపు లక్ష్మి, సనపల రవీంద్ర, రీసు అనురాధ మరియు వైస్సార్సీపీ నాయకులు దశమంతుల చిన్ని, ఆనంద్, అప్పలరాజు, వెంకట్, లండా రమణ, బొగ్గు శ్యామ్, ఆడివిష్ణు, బోణీ దేవా, అరుగుల రాజు, రాధా, సాగర్, కార్యకర్తలు, ధర్మకర్తల మండలి వారి బంధువులు, మిత్రులు సమక్షమున ప్రమాణ స్వీకారం దిగ్విజయంగా జరిగింది. పాల్గొన్న అందరికీ ప్రసాదం అందచేయగా దేవస్థానం ఏర్పాట్లు పై అందరూ హర్షం వ్యక్తంచేశారు.

# పునర్వినియోగ వస్తువుల కేంద్రాలను సందర్శించిన జివిఎంసి కమిషనర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అభివృద్ధి, పర్యావరణ నియంత్రణ కొరకు రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ సెంటర్‌లు ఎంతో ఉపయోగపడతాయని జివిఎంసి కమిషనర్ సి. ఎం. సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. గురువారం ఆయన నగరంలోని 4వ జోన్ 31వ వార్డు పరిధిలోని ఎస్ బి ఐ కాలనీ, 6వ జోన్, 72వ వార్డు పరిధిలోని చిన్న గంట్యాడ ఆర్కే హాస్పిటల్ వద్ద ఏర్పాటుచేసిన త్రిబుల్ ఆర్ సెంటర్లను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ సెంటర్‌ల ద్వారా ఎంతో ఉపయోగముందని, తక్కువ వినియోగం, పునర్వినియోగం, శుద్ధి చేసి వినియోగం(త్రిబుల్ ఆర్)పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అభివృద్ధి, పర్యావరణ నియంత్రణ కోసం ఎంతో ఈ సెంటర్ ఉపయోగపడాలని, వ్యర్థాల నిర్వాహణకు స్థిరమైన అభివృద్ధికి బాటలు వేస్తాయని కమిషనర్ పేర్కొన్నారు. 31వ వార్డులోని ఏర్పాటుచేసిన త్రిబుల్ ఆర్ సెంటర్ మహిళల కొరకు ప్రత్యేకంగా ఆకర్షణయంగా పాత వస్తువులు టైర్లను ఉపయోగించి రెస్ట్ రూమ్, కాఫీ సెంటర్ గా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. పదార్థాల్లో అనేక రకాల గాజు, కాగితం, మెటల్, ప్లాస్టిక్, టైర్లు, దుస్తులు, పుస్తకాలు, బ్యాటరీలు, ఎలక్ట్రానిక్ వ్యర్థాల్ని ఈ త్రిబుల్ ఆర్ సెంటర్ ద్వారా సేకరించి తద్వారా రీసైకిల్ పిల్లలకు పనికొచ్చే ఆట వస్తువులతో పాటు వినియోగించుకోగలిగే అనేక వస్తువులు తయారు చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ పర్యటనలో జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, జోనల్ కమిషనర్లు శివ ప్రసాద్, సింహాచలం, ఏఎంఓహెచ్ లు చుక్కా సత్యనారాయణ, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.


మెగా బ్రాహ్మణ వివాహ వేదిక
తెలుగు బ్రాహ్మణ వధూవరుల
వివాహ పరిచయ కార్యక్రమం
విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం
9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003



తేది : 06-8-2023, (ఆదివారం)
సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.
శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు,
హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై,
బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ
నగరాలలో పనిచేస్తున్న సుమారు
500 మంది వధూవరుల వివరములతో...
రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు
జనహిత మ్యాట్రిమోనీ
:9393949345, 8074541283
Compli


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385.